


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


*అనకాపల్లి జిల్లాలో 'రిన్యూ' సంస్థకు శంకుస్థాపన జరగడం.. స్వచ్ఛ ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారతదేశం సాగిస్తున్న ప్రయాణంలో ప్రధాన మైలురాయి. రూ.5,400 కోట్ల పెట్టుబడితో స్వచ్ఛ ఇంధనంతో నడిచే 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ దేశీయ సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, మన యువతకు స్వచ్ఛ ఇంధన ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా దేశీయ సౌర విద్యుత్ తయారీని బలోపేతం చేస్తుంది. భారతదేశ స్వచ్ఛ ఇంధన పరివర్తనలో అగ్రగామిగా ఉన్నందుకు ఆంధ్రప్రదేశ్ గర్విస్తోంది. దేశ సుస్థిర భవిష్యత్తులో ఒక నాయకుడిగా ఎదుగుతూనే ఉంది.*




# ఉత్తరాంధ్రకు పెట్టుబడుల పండుగ

- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం
- 160 గిగా వాట్ల ఆర్ఈ లక్ష్యంలో 50శాతం సాధించాం
- విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం...
- విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నాం
- నాడు ప్రొక్లెయిన్లతో కూల్చివేతలు... నేడు అభివృద్ధి పనులు
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం
- కిల్లర్ పార్టీని దూరంగా పెట్టండి
- రెన్యూ ఎనర్జీ ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ

2

## ● టెక్నాలజీకి టాప్ ప్రయారిటీ



3

బిట్స్ పిలాని సంస్థ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న బిట్స్ పిలాని క్యాంపస్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రికి వివరించారు. రాజధానిలో నిర్మిస్తున్న క్యాంపస్‌లో క్వాంటం, ఏఐ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రతినిధులు తెలిపారు. 2027నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రికి తెలియచేశారు. స్పందించిన సీఎం క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా క్యాంపస్‌లో ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ● పెట్టుబడులకు రెడ్ కార్పెట్




6

సింగపూర్ పర్యటనలో వున్న ఏపీ మంత్రుల బృందం గురువారం సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశమైంది. ఏపీ-సింగపూర్ మధ్య వ్యాపారావకాశాలపై ఇరువర్గాలు చర్చించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో సుస్థిర పాలనలో ఏపీలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మంత్రుల ( నారాయణ, జనార్ధన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్) బృందం వివరించింది.

## ఓ వివేకా.. ఓ సుబ్రహ్మణ్యం ఇప్పుడు దస్తగిరి

● జగన్‌పై మంత్రి గుమ్మిడి విసుర్లు





8

## భూకుంభకోణంలో దస్తగిరి బలి!

● ఎమ్మెల్సీ భూమిరెడ్డి ఫైర్



## జస్టిస్ లీసా గిల్‌కు అభినందనలు

● సీఎం చంద్రబాబునాయుడు

*ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జస్టిస్ లీసా గిల్ చట్టబద్ధ పాలనను నిలబెడుతూ, చిత్తశుద్ధితో న్యాయాన్ని అందించడంలో విజయవంతమైన, స్ఫూర్తిదాయకమైన, ప్రభావవంతమైన పదవీకాలాన్ని గడపాలని ఆకాంక్షించారు.*

- 3వ పేజీలో



## రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతి

- తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా భవనాలు
- హైరైజ్, ఐకానిక్ నిర్మాణాలపై ప్రత్యేక ప్రణాళిక
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 60వ సీఆర్డీఏ సమావేశం

3

*రాష్ట్రానికి ఆదాయాన్ని ఆర్జించే రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధానిలో చేపట్టే నిర్మాణాలు ఐకానిక్‌గా ఉండటంతోపాటు తెలుగుదనం ఉట్టిపడేలా.. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉండాలని సూచనలు చేశారు.*

## జీవితంలో ఉన్నతస్థానాలకు చేరాలంటే...

# కంఫర్ట్ జోన్‌లోకి వెళ్లొద్దు!

- జీవితంలో సులభంగా వచ్చేది ఏదీ ఎక్కువకాలం నిలబడదు
- కష్టపడితేనే ఉన్నతస్థానానికి చేరుకునే అవకాశం
- సమాజంలో ప్రముఖులంతా అట్టడుగు నుంచి వచ్చినవారే!
- తల్లిదండ్రులే ప్రత్యక్ష దేవుళ్లు... వారి త్యాగాలను ఎన్నడూ మరువొద్దు!
- ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల ర్యాంకర్ల అభినందన సభలో నారా భువనేశ్వరి



5

# ఉత్తరాంధ్రకు పెట్టుబడుల పండుగ

- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం
- 160 గిగా వాట్ల ఆర్ఈ ఉత్పత్తి లక్ష్యంలో 50శాతం సాధించాం
- విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నాం
- నాడు ప్రొక్లెయిన్లతో కూల్చివేతలు... నేడు అభివృద్ధి పనులు
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం
- కిల్లర్ పార్టీని దూరంగా పెట్టండి
- రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌కు చెందిన రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ




అనకాపల్లి(చైతన్యరథం):ప్రజలపై విద్యుత్ భారాన్ని వేయకుండా... ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని, అలాగే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. జాతి నిర్మాణంలో భాగంగా రెన్యూవబుల్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని సీఎం చెప్పారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గురువారం భూమి పూజ నిర్వహించారు. రూ.5,400కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాంబిల్లి పెట్టుబడులు పెట్టనుంది. సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు భూమి పూజచేశారు. రూ.4,200కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్,రూ.1200 కోట్లతో 125మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టును రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తిచేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2100మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్‌లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి జిల్లా వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే అత్యంత సంపద కలిగిన ప్రాంతంగా మారింది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు సుమంత్ సిన్హా ఈ సోలార్ వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాన్ని ఎంచుకుని వ్యాపారం మొదలు పెట్టారు. ఇప్పుడు పెట్టుబడులు పెట్టడానికి ఏపీని ఎంచుకున్నారు. రెన్యూ ఎనర్జీ కేంద్ర కార్యాలయాన్నీ ఇక్కడే ఏర్పాటు చేయాలని ఆ సంస్థను కోరుతున్నాను. రెన్యూ ఎనర్జీనే కాదు... జాతీయ అంతర్జాతీయ సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటాయి. ఏపీ అభివృద్ధిలో భాగస్వాములుకావాలని పారిశ్రామికవేత్తలను కోరుతున్నా. గడచిన 22 నెలల్లో 802 ఎంఓయూలు చేసుకున్నాం. వాటిపై నిరంతరం సంప్రదింపులు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందిస్తున్నాం. 2019-24 మధ్య పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు భయపడ్డారు. వేధింపులు, అవినీతి పెద్దఎత్తున జరిగింది. 2024లో మీరు వేసిన ఒక్క ఓటుతో ప్రజల్లో అభద్రత, ఆందోళనను తొలగించాం. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో విశ్వాసం తిరిగి వచ్చింది. పరిశ్రమలకు, పెట్టుబడులకు భరోసా వచ్చింది. పారిశ్రామికవేత్తలకు సహకరిస్తూ భూములు ఇచ్చిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉత్తరాంధ్రలో ప్రతి రోజూ పెట్టుబడుల పండుగ. ఈనెల 28న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. జూలైలో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోంది. లారస్ ల్యాబ్ రూ.5వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తోంది. ప్రధాని మోదీ సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. రైల్వే జోన్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. విశాఖ-రాజమహేంద్రవరం మధ్య కార్గో కోసం నాలుగు రైల్వే లైన్ల స్పీడ్ రైల్ కారిడార్ వస్తోంది. ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇతర రాష్ట్రాలనుంచే ఇక్కడికి వచ్చి ఉపాధి పొందే పరిస్థితి తెస్తాం. ఈ రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌తో నన్ను విశ్వసించిన యువతకు ఉద్యోగాలు వస్తున్నాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

## రెన్యూవబుల్ ఎనర్జీతో జాతి నిర్మాణం

"అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేలకోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుదుత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా పనులు గ్రౌండ్ అయ్యాయి. రూ.5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి., ఎంఓయూలు సిద్ధమైపోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఈవీ బస్సులే. పేదలకు కూడా ఆర్టీసీ బస్సుల్లో తిరిగే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తాం. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి కోసం పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలి. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అటు రైతులు కూడా పీఎం కుసుమ్ కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఎక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్ అక్కడే వాడుకునే పరిస్థితి ఉంటే ట్రాన్స్‌మిషన్ నష్టాలు కూడా ఉండవు. రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి అంటే... జాతి నిర్మాణమే. అలాంటి మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న రెన్యూ సంస్థను అభినందిస్తున్నాను. ప్రస్తుతం యుద్ధం జరుగుతోంటే... గ్యాస్ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దేశీయంగానే విద్యుత్ ఉత్పత్తి సహా ఇతర అంశాల్లో మనం ముందంజలో ఉంటే... అంతర్జాతీయంగా వచ్చే ఇబ్బందులను తట్టుకునే పరిస్థితి ఉంటుంది. అందుకే ప్రధాని మోదీ రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారు" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తున్నాం...

"పేదల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు సుపరిపాలన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ రంగం సహా వివిధ వ్యవస్థల్లో గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేస్తున్నాం. 2019-24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేశారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై రూ. 32 వేల కోట్ల భారాన్ని గత పాలకులు వేశారు. ట్రూ అప్ ఛార్జీలు పేరుతో భారీగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. గత పాలకులు వేసిన ట్రూ అప్ ఛార్జీలను... మేం చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశాం. దీంతో పాటు ట్రూ అప్ భారాన్ని కూడా ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ.15,795 కోట్లు ఛార్జీల భారం పెంచకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నాం. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాం... విద్యుత్ ఛార్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచం. గత పాలకులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చారు. వాటిని రీషెడ్యూలు చేస్తున్నాం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశాదిశ మారుతుంది. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ సహా 9 జిల్లాలు, అమరావతి కేంద్రంగా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ, తిరుపతి కేంద్రంగా రాయలసీమ అంతటా వివిధ రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రతో హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## హత్యలు చేస్తారు... సాక్షుల్ని బెదిరిస్తారు...

"మంచి కార్యక్రమాలు... శుభ దినాల్లో కూడా తప్పుడు పనులు చేసే వారిని, దుర్మార్గులను గుర్తు చేసుకోవాలి. అలాంటివారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి కాబట్టి... చెప్పాల్సి వస్తోంది. నేరాలు ఘోరాలు చేసే ఓ పార్టీ రాష్ట్రంలో అరాచకాలు చేస్తోంది. వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి అనే వ్యక్తిని హత్య చేశారు. జగన్‌మోహన్ రెడ్డి మేనమామకు ప్రధాన అనుచరుడు ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని చంపేశారు. డబ్బు కోసం, ఆస్తుల కోసం సొంత మనుషుల్ని సైతం కడతేర్చే కిల్లర్ పార్టీ అది. ఇలాంటి మోసగాళ్లపై నిరంతరం కన్నేసే ఉంచుతున్నాం. ప్రస్తుతం నేరస్థులతో రాజకీయం చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఎమ్మెల్సీగా చేశారు. ఇప్పుడు మళ్లీ అతనే సాక్షుల్ని బెదిరించే స్థాయికి చేరాడు. అలాంటి రాజకీయ పార్టీ ఐడియాలజీని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇలాంటి పార్టీలు సమాజానికి దూరం కావాలి. అధికారంలోకి వస్తే నరికేస్తాం, చంపేస్తాం, పెట్టుబడిదారులను తరిమేస్తాం అని బెదిరించే పార్టీలు మనకెందుకు..? అయినా వాళ్ల బెదిరింపులకు కాలం చెల్లింది. ఫ్లెక్సీలకు రక్తాభిషేకాలు చేసి అభద్రతా భావం సృష్టించే వాళ్లు రాజకీయాల్లో అవసరమా...? రాష్ట్రంలో మంచి జరుగుతోంటే... కిల్లర్ పార్టీకి ఫ్రస్టేషన్ పెరిగిపోతోంది. నాడు ఉత్తరాంధ్రలో ప్రొక్లయినర్‌తో కూల్చివేతలు జరిగేవి. నేడు అవే ప్రొక్లయినర్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. నాడు ఉత్తరాంధ్ర ప్రాంతంలో భూములను కబ్జాలు చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారు. కానీ నేడు అవే భూముల్లో ప్రపంచస్థాయి కంపెనీలు వస్తున్నాయి. రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నాయి. శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రకృతి వనరులు దోచిన పాలకులకు... ప్రకృతి వనరులను సంపదగా మార్చే ప్రభుత్వాలకు మధ్యనున్న తేడాను ప్రజలంతా గమనించాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా, జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






చైతన్యరథం

# రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతి

- తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా భవనాలు
- హైరైజ్, ఐకానిక్ నిర్మాణాలపై ప్రత్యేక ప్రణాళిక
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 60వ సీఆర్డీఏ సమావేశం
- ముఖ్యమంత్రితో సమావేశమైన బిట్స్ పిలానీ ప్రతినిధులు
- 2027 విద్యా సంవత్సరంనుంచి బిట్స్ పిలానీ అడ్మిషన్లు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి ఆదాయాన్ని ఆర్జించే రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాజధానిలో చేపట్టే నిర్మాణాలు ఐకానిక్‌గా ఉండటంతోపాటు తెలుగుదనం ఉట్టిపడేలా.. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉండాలని సూచనలు చేశారు. సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి అధ్యక్షతన 60వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. రాజధాని నిర్మాణంలో భాగంగా చేసిన వివిధ ప్రతిపాదనలకు సీఆర్డీఏ ఆమోదించింది. అమరావతిని హరిత, నీలి నగరంగా, లివబుల్ సిటీగా నిర్మిస్తున్నామని సీఎం స్పష్టంచేశారు. బిట్స్ పిలానీలాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం ఓ కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సీఎం వ్యాఖ్యానించారు.

రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని.. నగరాన్ని విజయవాడతో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై నిర్మించే బ్రిడ్జిని ఐకానిక్‌గా నిర్మించాలన్నారు. ఏపీ గవర్నమెంటు కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా చేపట్టే అసెంబ్లీలాంటి భవనాలను సందర్శించే వారికి అద్భుతమైన అనుభూతి కలిగేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. రాజధాని ప్రాంతంలో చేపట్టే ప్రతీ ప్రభుత్వ కార్యాలయం పూర్తిగా సద్వినియోగం కావటంతోపాటు వినూత్న డిజైన్లు ఉండాలని సూచించారు. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రక్రియపై కార్యాచరణ మొదలు పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా రాజధాని

ఆంధ్రప్రదేశ్‌కు ఓ గ్రోత్ ఇంజన్‌గా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి సూచనలుచేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ రంగాల్లో పెట్టుబడులతోపాటు ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా మారాలన్నారు. రాజధానిలో నిర్మించే ఎత్తైన, ఐకానిక్ భవనాల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. నవ నగరాలతోపాటు నగర విస్తరణకు సంబంధించి భవిష్యత్ ప్రణాళికలు కూడా ఉండాలన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోనే స్థలాలు కేటాయించాలన్నారు. నీరు, విద్యుత్ సరఫరాలాగే డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా భవనాలకు చల్లదనం అందేందుకు అవసరమైన ప్రణాళికలు చేయాలన్నారు. నీరు, విద్యుత్, గ్యాస్ అవసరాలన్నీ ప్రజలకు డక్ట్‌ల ద్వారా సరఫరా జరిగేలా చూడాలన్నారు.

## 60వ సీఆర్డీఏ భేటీలో వివిధ అంశాలకు ఆమోదం

అమరావతి క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వెచ్చించేందుకు పాలనానుమతి ఇచ్చేందుకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయ, జీఏడీ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనులు చేపట్టేందుకు రూ.2540 కోట్ల వెచ్చించేందుకు అథారిటీ ఆమోదించింది. ఏపీ శాసనసభ భవనంలో వివిధ సివిల్ స్ట్రక్చర్ పనులకుగాను రూ.798 కోట్లను వెచ్చించేందుకు ఆమోదించారు. ఎల్పీఎస్ జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదలలాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఆమోద ముద్ర వేసింది. రాజధానిలో 220 కేవీ లైన్స్ రీరూటింగ్ చేసేందుకూ అనుమతి మంజూరు చేసింది. 2వ దశ ఎల్పీఎస్ గ్రామాల్లో రైతులకు యాన్యుటీ, పెన్షన్ మంజూరు కోసం నిబంధనల్లో మార్పు చేసేందుకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.40 వేల చొప్పున, జరీబుకు రూ.60 వేలకు కౌలును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున పదేళ్లపాటు పెంపునకు ఆమోదం తెలిపింది. రాజధానిలో వివిధ సంస్థలకు భూములను కేటాయిస్తూ మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియచేసింది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెబీకి అమరావతి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో 1.78 ఎకరాల భూమిని కేటాయించేందుకు అంగీకారం తెలిపింది. స్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు ఏర్పాటుకు వేర్వేరుచోట్ల 4.23 ఎకరాల భూమి కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. అత్యవసర సేవల విభాగం అగ్నిమాపక శాఖకు రాయపూడి వద్ద 2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. డీఏవీ పాఠశాలకు నెక్కల్లువద్ద 3 ఎకరాలు, ఆప్కాబ్‌కు రాయపూడివద్ద 0.49 ఎకరాలను కేటాయించేందుకు ఆమోదం తెలిపింది.



## ఏఐ క్యాంపస్‌గా బిట్స్ పిలాని

అంతకుముందు బిట్స్ పిలాని సంస్థ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. రాజధాని ప్రాతంలో నిర్మిస్తున్న బిట్స్ పిలాని క్యాంపస్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రికి వివరించారు.రాజధానిలో నిర్మిస్తున్న క్యాంపస్‌లో క్వాంటం, ఏఐ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రతినిధులు తెలిపారు. 2027నుంచి అడ్మిషన్ల ప్రారంభిస్తామని ముఖ్యమంత్రికి తెలియచేశారు. రాజధాని ప్రాంతంలోని క్యాంపస్‌సహా సంస్థవిస్తరణకు రూ.250 కోట్లమేర వెచ్చించనున్నట్టు వెల్లడించారు. మూడు దశల్లో బిట్స్ పిలాని అమరావతి క్యాంపస్ నిర్మిస్తున్నామని.. మొత్తం 10వేలమంది విద్యార్థులు విద్యను అభ్యసించేలా క్యాంపస్ నిర్మాణం జరుగుతుందన్నారు. దీనిపై స్పందించిన సీఎం క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా క్యాంపస్‌లో ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సమావేశంలో పురపాలక, సీఆర్డీఏ,ఆర్థిక, అటవీ, ఏజీసీఐఎల్ అధికారులు హాజరయ్యారు.

---

## ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తికి అభినందనలు

**- ఎక్స్ ట్వీట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసాగిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ..“ఈ చారిత్రాత్మక మైలురాయి, ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు. గత కొన్నేళ్లుగా, జస్టిస్ గిల్ సివిల్, క్రిమినల్, రాజ్యాంగ చట్టాలకు సంబంధించిన విస్తృత శ్రేణి కేసులను నేర్పుగా నిర్వహిస్తూ, ఒక విశిష్టమైన, ఆదర్శ ప్రాయమైన న్యాయవాద వృత్తిని నిర్మించుకున్నారు. న్యాయంపట్ల ఆమెకున్న నిబద్ధతకుకు ప్రజల నుండి ప్రగాఢమైన గౌరవాన్ని సంపా దించుకున్నారు. జస్టిస్ లీసా గిల్ చట్టబద్ధ పాలనను నిలబెడుతూ, వివేకం మరియు చిత్తశుద్ధితో న్యాయాన్ని అందించడంలో విజయ వంతమైన, స్ఫూర్తిదాయకమైన, ప్రభావవంతమైన పదవీకాలాన్ని గడపాలని నేను ఆకాంక్షిస్తున్నాను” అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



Justice Lisa Gill

## పాలనలో పారదర్శకత.. నియామకాల్లో నిష్పాక్షికత

**- బిట్స్ పిలానీ గ్రూప్ వైస్ ఛాన్సలర్ రామగోపాల్**


అమరావతి (చైతన్యరథం): “ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగంలో తీసుకుంటున్న నిర్ణయాలు నిజంగా అభినందనీయం” అని బిట్స్ పిలానీ గ్రూప్ వైస్ ఛాన్సలర్ రామగోపాల్ పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. “రాజకీయాలకు తావులేకుండా, కేవలం మెరిట్ ప్రాతిపదికన అత్యున్నత విద్యావేత్తలను వైస్ ఛాన్సలర్లుగా, డైరెక్టర్లుగా నియమించడం ద్వారా ప్రభుత్వం ఒక బలమైన సంకేతాన్నిచ్చింది.

ఉన్నత విద్యపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయని, విద్యా వ్యవస్థలో ఒక గొప్ప మార్పు వస్తుందని మాకు పూర్తి నమ్మకం కలుగుతోంది. మేధావులకు సరైన గౌరవమిస్తూ మీరు వేస్తున్న ఈ అడుగులు రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకం. హ్యాట్సాఫ్ టు ఏపీ గవర్నమెంట్! ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగిస్తారని ఆశిస్తున్నాం” అని పేర్కొన్నారు.

## స్వచ్ఛ ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారత్ అడుగులు


**- ఎక్స్ ట్వీట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్య రథం): “అనకాపల్లి జిల్లాలో ఈ రోజు ‘రిన్యూ’ సంస్థకు శంకుస్థాపన జరగడం, స్వచ్ఛ ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారతదేశం సాగిస్తున్న ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయి” అని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. రూ.5,400 కోట్ల పెట్టుబడితో, ఈ సంస్థ స్వచ్ఛ ఇంధనంతో నడిచే 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ దేశీయ సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, మన యువతకు స్వచ్ఛ ఇంధన ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా దేశీయ సౌర విద్యుత్ తయారీని బలోపేతం చేస్తుంది. భారతదేశ స్వచ్ఛ ఇంధన పరివర్తనలో అగ్రగామిగా ఉన్నందుకు ఆంధ్రప్రదేశ్ గర్విస్తోంది. దేశ సుస్థిర భవిష్యత్తులో ఒక నాయకుడిగా ఎదుగుతూనే ఉంది” అని ఆ పోస్టులో పేర్కొన్నారు.









అనకాపల్లి
జిల్లా రాంబిల్లిలో రెన్యూ సోలార్
ఎనర్జీ సంస్థ శంకుస్థాపన కార్యక్రమంలో
పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.
శంకుస్థాపన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి
ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.
కార్యక్రమంలో పాల్గొన్న రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్
సిన్హా, స్పీకర్ అయ్యన్న పాత్రుడు,
ఎంపీ రమేష్, పలువురు
ప్రజాప్రతినిధులు.







## జీవితంలో ఉన్నతస్థానాలకు చేరాలంటే...

# కంఫర్ట్ జోన్‌లోకి వెళ్లొద్దు!

- జీవితంలో సులభంగా వచ్చేది ఏదీ ఎక్కువకాలం నిలబడదు
- కష్టపడితేనే ఉన్నతస్థానానికి చేరుకునే అవకాశం
- సమాజంలో ప్రముఖులంతా అట్టడుగు నుంచి వచ్చినవారే!
- తల్లిదండ్రులే ప్రత్యక్ష దేవుళ్లు... వారి త్యాగాలను ఎన్నడూ మరువొద్దు!
- ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల ర్యాంకర్ల అభినందన సభలో నారా భువనేశ్వరి



హైదరాబాద్: జీవితంలో ఉన్నతస్థానానికి చేరాలంటే ఎప్పుడూ కంఫర్ట్ జోన్లోకి వెళ్లవద్దు. నేను ఎప్పుడూ నిరంతరం పని చేయడానికే ఇష్టపడతాను. మా ఇన్స్టిట్యూట్ ఉత్తమ ఫలితాలు సాధించినా కూడా ఇప్పుడు నేను సంతృప్తిగా లేను. ఇంకా మెరుగ్గా చేయాలన్నదే నా లక్ష్యం. ఎన్టీఆర్ విద్యాసంస్థలను ఇంకా ఉన్నతస్థానానికి చేర్చడమే నా ధ్యేయం, అందుకోసం అవిశ్రాంతంగా శ్రమిస్తూనే ఉంటానని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యార్థుల అభినందన కార్యక్రమం హైదరాబాద్ లోని ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి శ్రీమతి నారా భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... ఇప్పుడు సాధించిన



విజయాలతో సంతృప్తి చెందకుండా మీరంతా కష్టపడి చదివితే భవిష్యత్తులో ఇంకా ఉన్నతస్థానాలను చేరడానికి అవకాశం ఉంటుంది. మీరు ఒక స్థాయిలో సంతృప్తి చెందవచ్చు కానీ అదే జీవిత లక్ష్యం కాకూడదు. మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి ఇంకా చాలా ఉంది. మీరు సాధించినదానిపై మీరు సంతోషంగా ఉండాలి. ఇందుకు ఖచ్చితంగా మీ తల్లిదండ్రులు గర్వపడతారు. ఇదే సమయంలో విద్యార్థుల ర్యాంకులు మాత్రమే విజయానికి కొలమానం కాదు. ప్రతిఒక్కరిలో ఒక్కొక ప్రత్యేకత ఉంటుంది. దానిని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం. జీవితంలో సులభంగా వచ్చేది అంతే సులభంగా పోతుందనే థియరీని నేను బలంగా నమ్ముతాను. ఉద్యోగమైనా, మరే ఉన్నతస్థానమైనా సాధించడానికి అడ్డదార్లు ఎంచుకోవద్దు. డబ్బు సంపాదించడానికి ఎన్నో సులభ మార్గాలు ఉంటాయి. కానీ మీరు సంపాదించే విధానం ముఖ్యం. సులభంగా వచ్చిన డబ్బు సులభంగా పోతుంది. కానీ కష్టపడి సంపాదించిన డబ్బు లేదా ఖ్యాతి మీతోనే మిగులుతుంది. నేను దానిని బలంగా నమ్ముతాను.

### ర్యాంకులు సాధించడం గర్వంగా ఉంది

ఈ రోజు ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో అద్భుత విజయాలను సాధించడం ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా గర్వంగా ఉంది. అలాగే ఈ ర్యాంకులు రావడానికి కృషిచేసిన అధ్యాపకులను కూడా అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్, కాలేజ్ గతంలో సాధించిన ర్యాంకులను మరోమారు గుర్తుచేస్తాను. 2025-26లో ఎన్టీఆర్ ట్రస్ట్ కాలేజిలో చదివిన సుమారు 344 జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరుకాగా, ఎంపిసిలో మాకు 10 స్టేట్ ర్యాంకులు, బైపిసిలో 10 స్టేట్ ర్యాంకులు, ఎంఇసిలో ఐదు స్టేట్ ర్యాంకులు, సిఇసిలో ఒక స్టేట్ ర్యాంక్ వచ్చింది. అలాగే సుమారు 120 మంది విద్యార్థులు 95% మార్కులు సాధించారు. వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 65 మంది విద్యార్థులు 95%, అంతకంటే పైబడి మార్కులు సాధించారు. 90% మంది విద్యార్థులు 90% మార్కులు సాధించారు. రికార్డు స్థాయిలో 32 మంది తెలంగాణ స్టేట్ టాప్ ర్యాంకులు సాధించారు. మా సీనియర్ ఇంటర్ విద్యార్థులు కూడా రికార్డుస్థాయిలో తెలంగాణ ఇన్స్పైర్డ్ అవార్డు పొందే అవకాశం ఉంది. ఎన్టీఆర్ ట్రస్ట్ కాలేజ్ స్థాపన నుండి ఇప్పటివరకు 91 మంది విద్యార్థులు జాతీయస్థాయి లా యూనివర్సిటీల్లో సీట్లు పొందారు, క్లాట్లో కూడా విజయాలు సాధించారు. తెలంగాణా లాసెట్ లో 31 మంది, ఎపి లాసెట్ లో 17 మంది విజయం సాధించారు. ఇక జెఇఇ మెయిన్స్ లో 19 మంది, నీట్ లో 13 మంది, ఎంసెట్ లో 28 మంది ర్యాంకులు సాధించారు. మా విద్యార్థుల్లో ఆరుగురు తెలంగాణ స్టేట్ గ్రూప్-1లో ఎంపికయ్యారు. మా మాజీ విద్యార్థుల్లో ఐదుగురు జూనియర్ సివిల్ జడ్జీలుగా పోస్టింగులు పొందారు. మా ప్రతిభావంతులైన విద్యార్థుల్లో సమీక్ష త్రివేది ఎఐఆర్ 56వ ర్యాంక్, శాబ్ శర్మ౼ూ×= 146వ ర్యాంక్, చిరంజీవి కుమార్ 755వ ర్యాంక్ సాధించారు, వీరు ఇంటర్వ్యూ గైడెన్స్ పొంది ఆల్ ఇండియా సర్వీసులో ప్రవేశించారు. మా విద్యార్థులు, అధ్యాపకులు ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడం గర్వంగా ఉంది.

### ప్రతి విద్యార్థి విజయం వెనుక ఓ పోరాటగాధ!

ఎన్టీఆర్ ట్రస్ట్ బాధ్యులుగా మేం కేవలం మార్గాన్ని మాత్రమే చూపగలం. ముందుండి నడిపేది అధ్యాపకులే. మా ప్రతి విజయవంతమైన విద్యార్థి వెనుక ప్రపంచం చాలా అరుదుగా చూసే ఒక పోరాట గాథ ఉంటుంది. మీ తల్లిదండ్రులు, అధ్యాపకులు మీకు మార్గనిర్దేశనం మాత్రమే చేస్తారు, లక్ష్యం వైపు నడవాల్సింది మాత్రం విద్యార్థులే. ట్రస్ట్ విద్యార్థులు సాధించిన విజయం కేవలం మేధస్సు ఫలితం మాత్రమే కాదు, కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, సంకల్పానికి ప్రతిబింబం. నేను ఎప్పుడూ సంకల్పాన్ని నమ్ముతాను. ప్రతిఒక్కరికీ నేను ఉన్నతస్థానానికి చేరాలన్న పట్టుదల ఉండాలి. జీవితంలో ఏదైనా సాధించాలంటే బలమైన దృష్టి, లక్ష్యం ఉండాలి. విజేతలైన విద్యార్థులు మీ సహ విద్యార్థులకు, జూనియర్లకు ఒక గొప్ప ఉదాహరణగా నిలవాలి. మీ ప్రయాణం అంత సులభం కాదు. లక్ష్యాల కోసం పని చేయడం చాలా చాలా కష్టం. తమ కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడిన విద్యార్థులను అభినందిస్తున్నాను, తమ తల్లిదండ్రులను గర్వపడేలా చేసిన విద్యార్థులను అభినందిస్తున్నాను.

### చంద్రబాబు కి.మీ.లు నడిచి స్కూలుకెళ్లారు

జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పేరొందిన ప్రముఖులంతా అట్టడుగు స్థాయి నుంచి పైకి వచ్చినవారే. దివంగత మహాత్మగాంధీ, ఎన్టీఆర్, ధీరుబాయి అంబానీ, నేటి దేశప్రధాని నరేంద్ర మోడీజీ, ఎపి సిఎం చంద్రబాబునాయుడు తమ జీవితంలోని తొలినాళ్లలో ఎన్నో కష్టాలను చూశారు. వారు గోల్డెన్ స్పూన్ తో పుట్టలేదు. కాబట్టి మీకు మద్దతు ఇచ్చే అద్భుతమైన తల్లిదండ్రులు ఉండటం మీ అదృష్టం. ఇప్పుడు మీరు వారి కోసం నిలబడాలి. వారి కలలను సాకారం చేసేందుకు అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలి. ఎన్టీ రామారావు గారు సైకిల్పై స్కూలుకు వెళ్లారు, చంద్రబాబు నాయుడు గారు కిలోమీటర్ల మేర స్కూల్కి నడిచి వెళ్లేవారు. మహాత్మా గాంధీ వంటి వ్యక్తులను రోల్ మోడల్ గా తీసుకోండి. పనిలో నేను చాలా కఠినంగా, స్థిరంగా ఉంటాను. నాకు మైక్రో మేనేజింగ్ ఇష్టం. చివరి స్థాయి వరకు పోరాడతాను. విద్యార్థులు జీవితంలో విజయవంతం సాధించాలంటే ఏ పనిని మధ్యలో వదిలేయకండి --- ఎవరో చేస్తారు అని అనుకోకండి. మీమీద మీరు నమ్మకం ఉంచండి. మీ కళ్లను నమ్మండి. ఎవ్వరినీ నమ్మవద్దు. అదే మీ విజయానికి సోపానం. ఎవరు మీ గురించి ఏమి మాట్లాడినా పట్టించుకోవద్దు. నెగటివ్, పాజిటివ్ --- పర్వాలేదు. మీకు మీరే నిరూపించుకోవాలి, ఇతరుల మాటలు కొన్నిసార్లు మిమ్మల్ని నిరుత్సాహపరుస్తాయి. నెగటివ్ మాట్లాడే వారినుంచి దూరంగా ఉండండి. మిమ్మల్ని ప్రోత్సహించే స్నేహితులు, తల్లిదండ్రులు, పెద్దలకు దగ్గరగా ఉండండి. అదే చాలా చాలా ముఖ్యం. వారితోనే మీ జీవన ప్రయాణం సాఫీగా ముందుకు సాగుతుంది.

### తల్లిదండ్రుల త్యాగాలను ఎన్నడూ మరవొద్దు

మీకు మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులపై కృతజ్ఞతతో ఉండాలి. మిమ్మల్ని ఈస్థాయి వరకు తీసుకురావడానికి వారు ఎంతో కష్టపడ్డారు. దయచేసి వారిని గౌరవించండి. ఆధునాతన సాంకేతిక యుగంలో సెల్ ఫోన్ మంచికి వాడండి, కానీ అతిగా వెళ్లవద్దు. అది యువత జీవితాన్ని చెడగొడుతోంది. ఖాళీ సమయంలో మీ తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఐదు లేదా పది నిమిషాలు మాట్లాడండి. అదే వారికి ఆనందాన్ని ఇస్తుంది. ముందుకు వెళ్లడానికి ప్రేరణ ఇస్తుంది. ఒక తల్లిగా నాకు కూడా అదే భావన ఉంటుంది. కొన్నిసార్లు నా కుమారుడు మెసేజ్ చేస్తే నాకు కోపం వస్తుంది. నేను రిప్లై కూడా ఇవ్వను. "అతను ఫోన్ చేసి మాట్లాడొచ్చు కదా" అనిపిస్తుంది. తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో మొండిగా ఉండాలి. "నాకు కాల్ చేయి, మాట్లాడుతాను. మెసేజ్లు వద్దు" అని చెప్పండి. సంకల్పం ఉన్న చోట దారి ఉంటుంది. మీకు సమయం ఉందని అనుకుంటే, దేవుడే దారి చూపిస్తాడు. "నాకు టైమ్ లేదు, నేను చాలా బిజీ" అని అనుకుంటే దారి ఎప్పుడూ దొరకదు. కాబట్టి మీ తల్లిదండ్రుల త్యాగాలను ఎన్నడూ మరవద్దు. వారిని గుర్తుంచుకోండి. వారు మీకు దేవుళ్లు. దేవుడు ఎక్కడో లేడు. మిమ్మల్ని ఈ లోకంలోకి తీసుకొచ్చిన దేవుళ్లు. ర్యాంక్ హోల్డర్లందరికీ హృదయపూర్వక అభినందనలు. మీరు భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలతో ఉన్నతస్థానాలకు చేరాలని కోరుకుంటున్నాను. మళ్లీ మీరంతా తిరిగి వచ్చి నేనుఐఎఎస్ ఆఫీసర్ అయ్యాను, నేను ఒక కంపెనీ నడుపుతున్నాను, నేను వ్యాపారంలో అభివృద్ధి సాధించాను అని చెప్పాలని కోరుకుంటున్నాను. మీరు మరోసారి ఈ వేదికపై నిలబడి జూనియర్ విద్యార్థులకు మీ విజయగాథను చెప్పాలని భువనేశ్వరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈఓ కె. రాజేంద్ర కుమార్, సీఓఓ ఎ. గోపి, డీన్ రామారావు, డైరెక్టర్ పి. వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎస్. జె. జోజిరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# పోర్టులు, స్మార్ట్ పారిశ్రామికవాడలపై అధ్యయనం

- సింగపూర్‌లో మూడోరోజు మంత్రుల బృందం
- సింగపూర్, టువాస్ పోర్టుల సందర్శన
- ఆటోమేషన్, ఏఐ సాంకేతికత పరిశీలన
- సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్‌తో సమావేశం
- ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం



సింగపూర్: సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మంత్రు ల బృందం మూడో రోజు అత్యంత కీలకమైన అంశాలపై అధ్యయ నం చేసింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పోర్టుల ఆధునికీ కరణ, స్మార్ట్ సిటీల నిర్మాణం లక్ష్యంగా మంత్రులు పి. నారాయణ, అచ్చెన్నాయుడు, బి.సి.జనార్దన్‌రెడ్డి, వంగలపూడి అనిత, సత్యకు మార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పలు కీలక సంస్థలను సందర్శించారు. ఉదయాన్నే మొదటగా ప్రపంచ ప్రసిద్ధ పోర్ట్ ఆఫ్ సింగపూర్‌ను సందర్శించింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పోర్టు కార్యకలాపాలను మంత్రులు క్షుణ్ణంగా పరిశీలించారు. 2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద, పూర్తిస్థాయి ఆటోమేటెడ్ టెర్మినల్‌గా అవతరించనున్న టువాస్ పోర్ట్ పనితీరును మంత్రుల బృందం పరిశీలించింది. అలానే పోర్టులో కంటైనర్ల తరలింపు కోసం వినియోగిస్తున్న డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల, భారీ క్రేన్లను ఆపరేటర్లు నేరుగా కాకుండా కంట్రోల్ రూమ్ నుంచి రిమోట్ ద్వారా ఎలా నియంత్రిస్తున్నారో అధికారులు మంత్రులకు వివరించారు. షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ వ్యవస్థలను అనుసంధానం చేయడం ద్వారా సమయాన్ని, ఖర్చును ఎలా ఆదా చేస్తున్నారో మంత్రుల బృందం అధ్యయనం చేసింది.

### సింగపూర్ 'జేటీసీ' నమూనాపై అధ్యయనం

సింగపూర్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జీజ కార్పొరేషన్ (గతంలో జురాంగ్ టౌన్ కార్పొరేషన్) ను మంత్రుల బృందం సందర్శించింది. వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ సంస్థ, సింగపూర్‌ను అంతర్జాతీయ పారిశ్రామిక కేంద్రంగా మార్చిన తీరును ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు జీజ రిటైర్డ్ అసిస్టెంట్ సీఈవో సీ కీ పోక్ (Seah Kee Pok) వివరించారు..సాధారణ పారిశ్రామిక వాడలకు భిన్నంగా, సాంకేతికత మరియు పర్యావరణం కలగలిసిన 'స్మార్ట్ ఎస్టేట్'ల నిర్మాణంలో జీజ సాధించిన విజయాన్ని మంత్రులు పరిశీలించారు. ముఖ్యంగా పుంగోల్ డిజిటల్ డిస్ట్రిక్ట్ వంటి చోట్ల డిజిటల్ నెట్‌వర్క్ మరియు పారిశ్రామిక అవసరాలను ఏ విధంగా అనుసంధానం చేశారో అధ్యయనం చేశారు.భూమి కొరత ఉన్న సింగపూర్‌లో, చమురు నిల్వ కోసం భూగర్భంలో నిర్మించిన జురాంగ్ రాక్ కేవర్న్స్ మంత్రుల బృందాన్ని విశేషంగా ఆకర్షించింది. ఆగ్నేయాసియాలోనే మొదటిదైన ఈ ప్రాజెక్ట్, స్థల లభ్యత తక్కువగా ఉన్నప్పుడు భూమి ని ఎంత సమర్థవంతంగా వాడుకోవచ్చో నిరూపించింది. ఏపీలోని తీర ప్రాంతాల్లో ఇటువంటి వినూత్న స్టోరేజ్ పద్ధతులపై మంత్రులు చర్చించారు. పరిశ్రమలు అంటే కేవలం యంత్రాలు కాదని, అక్కడ పనిచేసే మానవ వనరుల కోసం విద్య, నివాసం, వినోదం అన్నీ ఒకే చోట ఉండే వన్ నార్త్ నమూనాను మంత్రులు పరిశీలించారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక కారిడార్లలో ఇదే తరహా సమగ్ర అభివృద్ధిని తీసుకురావాలని నిర్ణయించారు. పర్యావరణానికి హాని కలగకుండా పారిశ్రామిక వృద్ధిని ఎలా సాధించవచ్చో జీజ రిటైర్డ్ అసిస్టెంట్ సీఈవో సీకీ పోక్ వివరించారు. నెట్-జీరో ఉద్గారాల లక్ష్యంతో సింగపూర్ చేపడుతున్న గ్రీన్ ప్రాజెక్టుల అమలు విధానాన్ని మంత్రులు అడిగి తెలుసుకున్నారు.

### సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్‌తో రౌండ్ టేబుల్ సమావేశం

పర్యటనలో భాగంగా సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో మంత్రులు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమంత టెయో, గ్లోబల్ కమర్షియల్ లీడర్ అమర్‌ప్రీత్ సింగ్, ఇండియా బిజినెస్ కమిటీ చైర్మన్ ప్రసూన్ ముఖర్జీలతో సమావేశమై ఏపీలో పెట్టుబడి అవకాశాలను మంత్రు లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన సుస్థిర ప్రభుత్వం, కొత్త పారిశ్రామిక విధానాలు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' గురించి మంత్రులు వివరించారు. ముఖ్యంగా రాజధాని అమరావతి, గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

## పురాతన ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధికి కృషి

- ఆధ్యాత్మికతకు చిరునామాగా నెల్లూరు జిల్లా
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఘరంగా సీతారామస్వామి ఆలయ మహా కుంభాభిషేకం



సర్వేపల్లి (చైతన్యరథం): విరువూరులో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి సీతారామస్వామి ఆలయ మహా కుంభాభిషేకంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఆలయాల పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత కలిగి ప్రతి ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరజిల్లేలా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉదయం పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో సీతారామస్వామి దేవస్థానం మహా కుంభా భిషేక కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఆలయ పునర్నిర్మాణం, నూతన విగ్రహ ప్రతిష్ట, ధ్వజప్రతిష్ట శిలాఫలకాన్ని భక్తుల జయజయ ధ్వానాల మధ్య ప్రారంభించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ విరువూరులో పురాతన సీతారామస్వామి ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించామని తెలిపారు. దేవాదాయశాఖ కామన్‌గుడ్ ఫండ్ నుంచి రూ.40 లక్షలు, దాతలు, ఆలయ కమిటీ సభ్యుల నుంచి రూ.10 లక్షలు సమకూర్చి మొత్తం రూ.50 లక్షలతో పనులు పూర్తి చేశామని చెప్పారు. దేవాదాయశాఖ ఇంజనీర్లు, స్థపతులతో కలిసి మిగిలిన నిర్మాణాలపై ప్రణాళికలు సిద్ధం చేసి పెండింగ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 600కు పైగా పురాతన ఆలయాల పునర్నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే టీటీడీ ఆధ్వర్యంలో రాబోయే రెండేళ్లలో 5 వేల కొత్త ఆలయాల నిర్మాణానికి రూ.750 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కామన్‌గుడ్ ఫండ్ ద్వారా మరో 7 ఆలయాలకు రూ.6.48 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా భజన మందిరాల కోసం సర్వేపల్లి నియోజకవర్గంలోని 10 ప్రాంతాల్లో రూ.1.65 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 93 ఆలయా లకు ప్రతినెలా రూ.10 వేలు చొప్పున చెల్లింపులు జరుగుతు న్నాయని, సంవత్సరానికి రూ.1.12 కోట్లు విడుదల చేస్తున్నా మని వివరించారు. ముత్తుకూరు మండలం కృష్ణాపట్నం ప్రాంతంలోని విశ్వేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధికి కేంద్ర పురావస్తు శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈల బలోపేతంపై సమీక్ష

- మెచ్చుకున్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు
- పురోగతిపై మంత్రి కొండపల్లి దిశానిర్దేశం



*అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ర్యాంప్ (Raising and Accelerating MSME Perfor mance) కార్యక్రమం అమలు తీరును సమీక్షించేందుకు ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఈ నేపథ్యంలోనే వీరు గురువారం మంగళగిరిలో ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏపీ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సంబంధా ల, సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎంఎస్ ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో మిస్టర్ విశ్వ మనోహరన్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మంత్రి కొండపల్లి ర్యాంప్ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎంఎస్ఎంఈ అభివృద్ధిలో ఫార్మలైజేషన్ (క్రమ బద్ధీకరణ), మార్కెట్ లింకేజీలు, డిజిటల్ గవర్నెన్స్ గురించి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట ర్‌ప్రైజ్' ప్రోగ్రామ్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటు చేయుటకు కావాల్సిన చర్యలను తీసుకు న్నట్టు మంత్రి తెలిపారు.*

*రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 19 ఎంఎస్ ఎంఈ పార్కులు అందుబాటులోకి రాగా... మరో 82 పార్క్‌లు నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. ఇవి కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తాయని మంత్రి చెప్పారు. వివిధ అవగాహ నా కార్యక్రమాలతో పాటు ఎంటర్‌ప్రైజ్ పోటీతత్వాన్ని మెరుగు పరిచే చర్యల ద్వారా ర్యాంప్ అమలులో రాష్ట్రం పురోగతిని ప్రతినిధుల బృందానికి మంత్రి వివరించారు. ప్రపంచ బ్యాంక్ బృందం రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఫలితాల ఆధారిత విధానా న్ని మెచ్చుకుంది. ఈ సమావేశంలో ర్యాంప్ భారత ఎంఎస్ ఎంఈ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అంకిత పాండే, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు ఆదర్శ్‌కుమార్, హర్ష్ ఝుంజారియా, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు మిలన్‌శర్మ, అతుల్ ఇనామ్దార్, ఎంఎస్ఎంఈ నుంచి శంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.*

## 108 సిబ్బంది ప్రాణదానం

### రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర చికిత్స




అమరావతి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం కేసాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద బాధితుడిని 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి కాపాడారు. ఉదయం 11:00 గంటలకు ప్రమాద సమాచారం అందిన వెంటనే చిన్నమండెం లొకేషన్ 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుంది. ప్రమాదంలో తీవ్రగాయాలై అపస్మారక స్థితిలో ఉన్న బాధితుడికి ఈఎంటి ఎస్.జయరామ్, పైలెట్ గంగిరెడ్డి తక్షణమే ప్రాథమిక చికిత్స అందించారు. బాధితుడిని సురక్షితంగా అంబు లెన్స్‌లోకి తరలించి ఐవీ ఫ్లూయిడ్స్, ఆక్సిజన్ సపోర్ట్ అందిస్తూ రాయచోటి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర సమ యంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

### రేణిగుంట వద్ద రోడ్డు ప్రమాదంలో సత్వర సహాయం

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మామండూరు సమీ పంలో జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను 108 అత్యవసర సేవలు సకాలంలో స్పందించి కాపాడాయి. తెల్లవారుజామున 02:30 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందగానే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని నలుగురు క్షతగాత్రులకు అత్యవసర చికిత్స అందించారు. రేణిగుంట మండలం మామండూరులో ప్రమాదంలో గాయపడ్డ ఎం.రాజశేఖర్ (32), ఎ.మహేష్ (30), ఎం.సుప్రియ (25), ఎ. మాతమ్మ (58)లకు ప్రాథమిక చికిత్స అందించి పరిస్థితి విష మించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం బాధితులను మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు.

# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం కావాలి

కొండపి (చైతన్యరథం): గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా అందించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర రిక్షాలు, చెత్త సేకరణ డబ్బాలు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం మంత్రి ప్రారంభించారు. కొబ్బరి కాయ కొట వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బందికి రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.



- చెత్తపై పన్ను వేసి జగన్ వేధించారు
- సీఎం చంద్రబాబు సంపద సృష్టిస్తున్నారు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర రిక్షాల పంపిణీ

పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతిఒక్కరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి. చెత్తపై పన్ను వేసి జగన్ ప్రజలను వేధిస్తే సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి 20 నెలల పాలలలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రాలకు జీతాలను సకాలంలో అందించాలని అధికారులకు మంత్రి సూచించారు.

**అంబేద్కర్ గురుకుల పాఠశాల సందర్శన**

సింగరాయకొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలను గురువా రం సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సందర్శించారు. రేపటి నుంచి పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎండలకు బయట తిరగవద్దని, చెరువులు కాలువలలో ఈతలకు వెళ్లకుండా సురక్షితంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన మరుగు దొడ్లను మంత్రి పరిశీలించారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగి నప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు భోజనం చేయడానికి, మీటింగ్ నిర్వహించేందుకు ఉపయోగించే మీటింగ్ హాల్‌కు మళ్లీ పాఠశా లలు ప్రారంభమయ్యే నాటికి వాటికి మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు.

# హంతకుల ఫ్యాక్టరీ వైసీపీ



- హత్యలు, బెదిరించడం జగన్ పార్టీకి అలవాటే
- పెద్ద దస్తగిరి భార్యకు సమాధానం చెప్పాలి
- అందుకే ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజం

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ఉత్తమ నాయకులను, కార్యకర్తలను తయారు చేస్తుంటే.. వైసీపీ హంతకుల ఫ్యాక్టరీగా మారిందని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ధ్వజమెత్తారు. జగన్ కు ఆది నుంచి శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిం దన్నారు. తండ్రి శవంతో కొద్ది కాలం, బాబాయ్ గొడ్డలిపోటుతో మరికొన్ని రోజులు శవ రాజకీయాలు చేశారన్నారు. దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తినపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న జగన్‌ది సైకోయిజమని మండిపడ్డారు. గురువారం తాడేపల్లిలో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. హత్యలు చేయడం, సాక్షులను లోబరుచుకోవడం, వినకుంటే వారి కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. చివరికి సహకరించిన పోలీసులను, అధికారులను సైతం బెదిరించడానికి వెనుకాడడం లేదని మండిపడ్డారు. నేడు ఎమ్మెల్సీ అనంతబాబు కూడా అదే రీతిలో సాక్షులను బెదిరించాడన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని, హంతకులను, రౌడీలను విడిచి పెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాక్షులు ఎవరి బెదిరింపు లకు భయపడాల్సిన అవసరం లేదని, వారికి పోలీసులు, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**జగన్ ది సైకోయిజం**

స్వర్ణాంధ్ర ప్రదేశ్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడుతుంటే, వైసీపీ నాయకులు రప్పా రప్పా అంటూ హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడడం క్షమించరాని నేరమని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ రెడ్డి అధికార దాహానికి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు బలైపోతున్నారన్నారు. పెద్దదస్తగిరి, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, అమర్నాథ్ గౌడ్, సింగయ్యలాంటి వారందరూ అణగారిన వర్గాలకు చెందిన వారే వైసీపీ అకృత్యాలకు బలైపోయారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఆలోచించుకోవాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులుగాని, కార్యకర్తలుగాని రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని, వైసీపీ కార్యకర్తలు గమనించాలని సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ ఉత్తమ నాయకుల ను, కార్యకర్తలను తయారు చేస్తుంటే, వైసీపీ హంతకుల ఫ్యాక్టరీగా మారిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తినపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న జగన్ ది సైకోయిజమని మండిపడ్డారు. పెద్ద దస్తగిరి కుటుంబాన్ని కడపలో పర్యటిస్తున్న జగన్‌రెడ్డి ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. శవ రాజకీయాలు జగన్‌కు అలవాటేనని, కాని, బీసీ సామాజికవర్గానికి చెందిన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని మాత్రం ఓదార్చలేదని మండిపడ్డారు. పెద్ద దస్తగిరి భార్యకు సమాధానం చెప్పే ధైర్యం లేకే జగన్ ముఖం చాటేశారని మండిపడ్డారు. 'నీ కోసం నా భర్త చేయరాని పనులన్నీ చేస్తే... నా పసుపు కుంకుమలను చెరిపేస్తావా?' అని పెద్ద దస్తగిరి భార్య రవణమ్మ అడిగే ప్రశ్నకు జగన్ వద్ద సమాధానం లేద న్నారు. అందుకే ఆయన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని పరామర్శించలేదని తెలిపారు.

## సీఎం చంద్రబాబు చొరవతో

# విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

- కూటమి వచ్చాక 500 మందికి పైగా భర్తీ
- విద్యుత్ కొనుగోళ్లు గణనీయంగా తగ్గించాం
- ఆ శాఖపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజం

తిరుపతి(చైతన్యరథం): విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో 18 మంది లబ్ధిదారులకు కారుణ్య నియామకపత్రాలను అందజేశారు. ఇప్పటివరకు రాష్ట్ర విద్యుత్ శాఖలో 500కు పైగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతు న్నాయని పేర్కొన్నారు. కుటుంబాలను ఆదుకోవడం లక్ష్యంగా ఈ కారుణ్య నియామకాలు అమలు చేస్తున్నామని, అర్హులైన వారికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. తాను విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎక్కువ మంది కారుణ్య నియామకాల కోసం తన వద్దకు వచ్చే వారని గుర్తుచేశారు. కొందరికి వయో పరిమితిలో బేధాలు ఉండటంతో ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. సీఎం కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కారుణ్య నియామకాల విషయంలో వయసు ఎక్కువ అయినా తక్కువ అయినా వయో పరిమితికి



సడలింపు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 500పైనే కారుణ్య నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో సుమారు 30 మందికి ప్రత్యేక అనుమతులు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించా రు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పనులు మరింత వేగవంతం కావడానికి అవసరమైన ఉద్యోగుల నియామకం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి తెలిపారు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కూడా గణనీయంగా పెరిగిందన్నారు. డిమాండ్‌కు తగినట్టుగా విద్యుత్ శాఖ కూడా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి నమోదు చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి సూచనలతోనే విద్యుత్ కొనుగోళ్లను కూడా తగ్గించామన్నారు. ప్రజల్లో 94 శాతం సంతృప్త స్థాయి ఉండేలా విద్యుత్ శాఖ పనితీరు ఉండాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. లాభాల్లో ఉన్న విద్యుత్ శాఖను విధ్వంసం చేసిన వైసీపీకి విద్యుత్ శాఖ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తేల్చి చెప్పారు.

**పూతలపట్టులో సోలార్ రూఫ్‌టాప్ ప్రారంభం**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని ఆకనంబట్టు ప్రాంతంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. పూతలపట్టు నియోజకవర్గంలోనే 4,200 ఇళ్లకు ఉచిత సోలార్ బిగిస్తున్నామని, దీనికి సుమారు రూ.52 కోట్లకుపైగా ఖర్చు అవుతుందని తెలిపా రు. పూతలపట్టులోనే రూ.175 కోట్ల ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయని వివరించారు. సుమారు రూ.77 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే.గురవయ్య, పి.అయూబ్‌ఖాన్, కె.రామమోహన్‌రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, ఎన్.శోభా వాలెంటీనా, కె. ఆదిశేషయ్య, ఎస్.రమణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కే.జనార్దన్ నాయుడు, జాయింట్ సెక్రటరీ ఎం.గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివా సులు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌తో పాటు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఓ వివేకా, ఓ డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఓ దస్తగిరి

- **జగన్ నేర చరిత్రలో ఇంకా ఎన్నో ఉన్నాయి**
- **ఒక దళిత డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన వ్యక్తి అసెంబ్లీలో కూర్చుని చట్టాలు చేయడం దురదృష్టకరం**
- **సొంత కుటుంబమే జగన్మోహన్ రెడ్డిని చీదరించుకుంటోంది**
- **అమ్మ, అమరావతి, ఆంధ్రప్రదేశ్ అంటే గౌరవం లేని వ్యక్తి జగన్**
- **గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



మంగళగిరి (చైతన్యరథం): ఓ వివేకా, ఓ డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఓ దస్తగిరి... జగన్ నేర చరిత్రలో ఇంకా ఎన్నో ఘటనలు ఉన్నాయని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రంగా విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు తమ షెడ్యూల్ ప్రకారం హాజరై బాధితుల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడినప్పుడు వేల సంఖ్యలో వచ్చిన వినతులు ప్రస్తుతం క్రమంగా తగ్గుతూ పదుల సంఖ్యకు చేరుకోవడం సంతోషకరమన్నారు. ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం పొందిన వేలాది మందిపై సంతృప్తి వ్యక్తం చేశారు.

'అధికార ప్రతిపక్ష హోదా కూడా లేని ఒక ప్రతిపక్షం రాష్ట్రంలో ఉంది. ప్రజలు వారి ఎన్నికల గుర్తు కూడా మర్చిపోయి, వారి ప్రవర్తనను చూసి 'కొడవలి' గుర్తుతో గుర్తిస్తున్నారు. పేరులో 'గన్' ఉన్న నాయకుడికి ఆ గుర్తు తగినదిగా భావిస్తున్నారు. అధికారంలో లేనప్పుడు ఎస్సీ, ఎస్టీలపై ప్రేమ నటించిన జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు నిజ స్వరూపం బయటపడింది. ఆయన పాలనలో ఎస్సీ, ఎస్టీలు తీవ్రంగా నష్టపోయారు. న్యాయం కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై, సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తం చేసిన వారిపై కేసులు పెట్టారు. కొవిడ్ సమయంలో మాస్కులు సరఫరా చేయాలని కోరిన ఒక వైద్యుడిని వైసీపీ చంపేసింది. వైసీపీ హయంలో అనేక మంది ఎస్సీ, ఎస్టీలు హత్యలకు గురయ్యారు. చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. పల్నాడు జిల్లా నకిరేకల్ మండలంలో మంత్రిభాయి అనే గిరిజన మహిళను తన వ్యవసాయ భూమిని కాపాడాలని కోరినందుకు ట్రాక్టర్‌తో తొక్కి చంపారు. న్యాయం కోరినందుకు మహేష్ అనే గిరిజన యువకుడిని హింసించి అవమానించారు. డాక్టర్లు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు సహా ఎంతోమంది జగన్ బాధితులు ఉన్నారు.'

'ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో దారుణంగా హత్యకి గురైన దళిత డ్రైవర్‌ను ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. అలాంటి వ్యక్తి లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో కొనసాగడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో నడుచుకున్న పోలీసులు నమ్మదగిన ఆధారాలు సేకరించలేకపోయారు. కానీ ఇప్పుడు 60 వీడియోలు వెలుగులోకి రావడం అప్పటి ఒత్తిడిని స్పష్టం చేస్తోందన్నారు. 31 గాయాలు, అందులో 3 తీవ్రమైన గాయాలు ఉన్నప్పటికీ కేసును హత్యగా నమోదు చేయకుండా అనుమానాస్పద మృతిగా నమోదు చేశారని విమర్శించారు. ఇంత దారుణమైన హత్యని అనంతబాబు దంపతసమేతంగా పాల్గొనటం షాక్‌కు గురిచేసిందన్నారు. ప్రస్తుతం సాక్షులకు ఒక్కొక్కరికి రూ.3 లక్షలు ఆఫర్ చేస్తున్నారని, లొంగనివారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలను బలహీనులుగా భావించడం తప్పుడు అంచనా అన్నారు.

వైఎస్ వివేకా రెడ్డి హత్యను తొలుత గుండెపోటుగా చూపించారు. సాక్ష్యాలను మార్పులు చేసి ప్రజలను, పోలీసులను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేసిన తర్వాతే పోస్ట్‌మార్టం నిర్వహించారని గుర్తు చేశారు. హత్యగా తేలిన తర్వాత నారా చంద్రబాబు నాయుడిపై ఆరోపణలు మోపేందుకు కథనాలు సృష్టించారని అన్నారు. సాక్షులు ఒక్కొక్కరుగా మరణించడం అనుమానాస్పదమన్నారు. ప్రస్తుతం డ్రైవర్ సుబ్రహ్మణ్యం కేసులో కూడా సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. బలహీన వర్గాలపై నేరాలు చేయడం వైసీపీకి, జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. ఘోర ఘటన జరిగినప్పటికీ అనంతబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నేరస్థులకు ప్రోత్సాహమన్నారు. సొంత కుటుంబమే జగన్మోహన్ రెడ్డిని చీదరించుకుంటోందని, సొంత చెల్లిని, తల్లిని ఇంటి నుంచి తరిమేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు.

ప్రస్తుతం ఆయన చెల్లి కూడా భయంతో ఆయన్ను కలవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి వ్యక్తి సమాజంలోని మహిళలకు న్యాయం చేస్తానని చెప్పడం హాస్యాస్పదమే. జగన్మోహన్ రెడ్డి సొంత కారు కింద తన కార్యకర్త పడి మరణించినా ఆగకుండా ముందుకు సాగిపోయారు. ఆసుపత్రికి కూడా తరలించలేదని విమర్శించారు. అదే ఆయన స్వభావమని పేర్కొన్నారు.

టీడీపీ మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. టీడీపీ వర్కింగ్ కమిటీ నిర్మాణాన్ని పరిశీలిస్తే అది స్పష్టమవుతుందన్నారు. తాను ఒక గిరిజన మహిళగా రెండు మంత్రిత్వ శాఖలు, పొలిట్‌బ్యూరో సభ్యత్వం పొందిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీలో మహిళలను సొంత చెల్లెల్లుగా గౌరవిస్తారని, అదే పార్టీ విశ్వసనీయతకు నిదర్శనమని తెలిపారు. వైసీపీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తూ 'కోడి కత్తి' కేసులో శ్రీను పరిస్థితిని గుర్తు చేసుకోవాలన్నారు. పార్టీ కోసం నేరం చేసి సంవత్సరాల పాటు జైలులో ఉన్నప్పటికీ జగన్ అతనిని పట్టించుకోలేదని విమర్శించారు. 'రప్ప రప్ప' ప్లకార్డులు పట్టుకుని జైలుకు వెళ్లే పరిస్థితులు తెచ్చుకోకుండా జీవితాలను కాపాడుకోవాలని వైసీపీ కార్యకర్తలకు సూచించారు. జగన్మోహన్ రెడ్డి మీకోసం ఏమీ చేయరని, మీ జీవితాలను పాడుచేసుకోవద్దని వైసీపీ కార్యకర్తలకు సంధ్యారాణి హితవు పలికారు.

## వైసీపీ నేతల వందల కోట్ల భూ కుంభకోణంలో

# పెద్ద దస్తగిరి బలి



- **జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ఆస్తుల వ్యవహారంలోనే ఈ హత్య**
- **ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించట్లేదు జగన్?**
- **రవీంద్రనాథ్ రెడ్డి ఆస్తులపై విచారణ జరిపించాలి**
- **రాయలసీమకు తీరని అన్యాయం చేసిన వ్యక్తి జగన్**
- **2019-24 మధ్య సీమకు నీళ్లు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తా**
- **టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

మంగళగిరి (చైతన్యరథం): కడపలో జరిగిన వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్యను మాఫీ చేసే కుట్రలు జరుగుతున్నాయని, వైఎస్ వివేకా హత్య కేసు తరహాలోనే ఈ హత్య జరిగిందని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రెండు వారాల క్రితం కడపలో వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరిని హత్య చేశారు. రాష్ట్రంలో కొన్నేళ్లుగా వైసీపీ సాగించిన దమనకాండ, మరణకాండ, హత్యకాండ కోణంలోనే ఈ హత్య కూడా జరిగింది. 2019లో వివేకా హత్యను జగన్ గుండెపోటు అని అనంతరం కదిరి నుంచి గొడ్డలి తెచ్చి గొడ్డలి పోటు చేశారు. నేడు పెద్ద దస్తగిరి హత్యను మాఫీ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గంజాయ్ బ్యాచ్ హత్య చేసిందని... అనుమానాస్పద హత్య అన్నట్టు సాక్షిలో తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. పెద్ద దస్తగిరి హత్య వెనకాల వైసీపీ పెద్ద పెద్ద తలకాయలు ఉన్నాయి. కమలాపురం మాజీ ఎమ్మెల్యే, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి ముఖ్య అనుచరుడు, కడప డిప్యూటీ మాజీ మేయర్ నిత్యానంద రెడ్డి పెద్ద పెద్ద భూ దందాలు చేశారు. నిత్యానందరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి బినామీ. పెద్ద దస్తగిరి పేరున వందల కోట్లు బీనామీ ఆస్తులను పెట్టారు. ఆ లావాదేవీల వ్యవహారంలోనే పెద్ద దస్తగిరి హత్య జరిగింది. రవీంద్రనాథ్ రెడ్డి, నిత్యానందరెడ్డి పెద్ద దస్తగిరి హత్యపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. పార్టీలో మరే ఇతరులు చనిపోయినా చీమల దండులా వాలిపోయే వైసీపీ నేతలు... ఇప్పుడు వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరిని అత్యంత పాశవికంగా హత్య చేస్తే పులివెందులలోనే ఉన్న జగన్ ఎందుకు పరామర్శకు పోవట్లేదు. ఇప్పటివరకు హత్యను ఖండించడం లేదు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేస్తే సానుభూతి ప్రదర్శించిన జగన్... పెద్ద దస్తగిరి హత్యపై ఎందుకు స్పందించట్లేదో సమాధానం చెప్పాలి. వైసీపీ నేతల వందల కోట్ల భూ కుంభకోణంలో పెద్ద దస్తగిరి బలయ్యాడు. దీనంతటికీ మూలం రవీంద్రనాథ్ రెడ్డి, నిత్యానంద రెడ్డి ఆస్తుల గొడవే. రవీంద్రనాథ్ రెడ్డికి ఫ్యాక్టరీలు లేవు, గనులు లేవు, కానీ వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తులపై ప్రభుత్వం నిగ్గు తేల్చాలి.

**ఎన్జీటీ అనుమతి లేకున్నా లిఫ్ట్ పేరుతో రూ.900 కోట్లు స్వాహా**

రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని... ఎన్డీయే కూటమి నిధులు ఇవ్వట్లేదు, నీళ్ల కోసం ఖర్చు చేయడం లేదని రాయలసీమకు చెందిన వైసీపీ నాయకులు నెల రోజులుగా సమావేశాలు, సమీక్షలు, రౌండ్ టేబుల్ సమావేశాలతో హడావుడి చేస్తున్నారు. వైసీపీ కుహనా మేధావులకు ఒక్కటే ప్రశ్న.. 2019 -24 మధ్య రాయలసీమకు జగన్ చేసిన అన్యాయాన్ని ప్రశ్నించండి. మీకు దమ్ముంటే రాయలసీమకు ఏం చేశారో చెప్పి మాట్లాడండి. రూ.3,885 కోట్లతో 2020 మేలో లిఫ్ట్‌కు అనుమతులు ఇస్తే 2020 జూలైలో టెండర్లు పిలిచారు. ప్రాజెక్టు నిర్మించే సమయంలో పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ జగన్ ఆ పని చేయకుండానే టెండర్లు పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ కంపెనీకి కట్టబెట్టాడు. తెలంగాణలో జగన్ ఆప్తుడైన కేసీఆర్ ప్రభుత్వం ఉంది. కేసీఆర్ జగన్‌తో మాట్లాడి ప్రాజెక్టు కట్టినట్టు ఉండాలి కానీ కట్టకూడదని సూచించాడు. కేసీఆర్ ఆదేశాలతోనే గవినోల శ్రీనివాస్ అనే బీఆర్ఎస్ కార్యకర్త చెన్నైలో ఉన్న నేషనల్ గ్రీన్ ట్రిబునల్‌లో కేసు వేశారు. రాయలసీమ లిఫ్ట్‌కు అనుమతులు లేవని ప్రాజెక్టుపై స్టే ఇచ్చింది. అయినా కూడా కాసుల కక్కుర్తితో జగన్, పెద్దిరెడ్డి రూ.900 కోట్లకు బిల్లులు డ్రా చేసుకున్నారు. ఇదే విధానం కొనసాగిస్తే మీ ఇంజినీరింగ్ చీఫ్, సీఎస్‌లను అరెస్ట్ చేస్తామని ఎన్జీటీ హెచ్చరించింది. జగన్ హయాంలోనే పనులు నిలిపివేస్తే... నేడు టీడీపీ పనులు నిలిపివేసిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాయలసీమను సస్యశామలం చేస్తామని చెప్పిన పెద్ద మనుషులు 11-08-2023లో రాయలసీమ లిఫ్ట్ అనేది కేవలం చెన్నైకి తాగునీటి కోసమే అంటూ జీవోలు ఇచ్చారు. రాయలసీమకు తాగునీటి అవసరాల కోసం కాదు చెన్నైకి తాగునీటి అవసరాల కోసం రూ.3,885 కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో అన్న ఎన్టీఆర్ తమిళనాడు సీఎం ఎంజీ రామచంద్రన్ చేత ఒప్పందం చేయించుకుని తెలుగు గంగ నీటి తరలింపునకు నిధులు విడుదల చేయించుకున్నారు. జగన్ తన హయాంలో ఎన్ని కోట్లు తమిళనాడు ప్రభుత్వం నుంచి వసూలు చేశారో డేటా తీయమని డిమాండ్ చేస్తున్నాను. జగన్ తప్పుడు విధానాలకు ఎన్జీటీ 22-03-2024లో రూ.2.65 కోట్ల జరిమానా విధించింది. 2021 నుంచి ఎన్జీటీ పోర్టర్‌లో ఒక్క పేపర్ కూడా అప్లోడ్ చేయలేదు. ఇక్కడే రాయలసీమ లిఫ్ట్‌పై వైసీపీకి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. పర్యావరణ అనుమతులు లేకపోతే దేశంలో ఏ ప్రాజెక్టూ ముందుకు వెళ్లదు. పరివేష్ పోర్టల్‌లో ఎన్జీటీ క్లియరెన్స్ కోసం నాలుగేళ్లు ఎందుకు దరఖాస్తు చేయలేదో జగన్ సమాధానం చెప్పాలి. కేవలం డబ్బుల కోసం చిత్తశుద్ధి లేకుండా రాయలసీమ లిఫ్ట్ పేరుతో డ్రామా ఆడారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 18-02-2025లో పరివేష్ పోర్టల్‌ను యాక్టివేట్ చేసి పత్రాలను అప్‌లోడ్ చేశాం. ఆ ప్రక్రియ జరుగుతోంది. ఇంత జరుగుతుంటే సభలు, సమావేశాలు పెట్టి డ్రామాలు ఆడుతున్నారు. ఎన్జీటీలో ఇంత పెద్ద కేసు ఉంటే రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలు ఖర్చు చేసి పెద్ద లాయర్ల చేత ట్రైబ్యునల్‌లో వాదనలు వినిపించారా జగన్ రెడ్డి. మీ కేసులు, మీ ప్రత్యర్థుల కేసులు, వైఎస్ వివేకా హత్య కేసులో నిందితులను కాపాడేందుకు రూ.కోట్లు ఖర్చు చేసి లాయర్లను పెట్టిన జగన్... ఎందుకు రాయలసీమ లిఫ్ట్‌పై ఒక్క సమగ్రమైన లాయర్‌ను కూడా పెట్టలేదు. గుడ్డి గుర్రానికి పళ్లు తోమేందుకు వైసీపీ నేతలు వెళ్లారా? వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణానికి మేం జీవోలు ఇస్తే... జగన్ రెడ్డి రాగానే రద్దుచేశాడు. దాదాపు 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను జగన్ రెడ్డి జీవో 356 ద్వారా రద్దు చేశాడు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన వ్యక్తి జగన్. గతంలో ఎన్టీఆర్ హయాంలో హంద్రీనీవా, గాలేరు -నగరిని ప్రారంభిస్తే గతంలో వైఎస్సార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇప్పుడు జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని అడ్డుకునే కుట్రలకు తెరతీశారు. 2019-24 మధ్య కాలంలో ఒక ఆయకట్టుకు అయినా అదనంగా నీరు ఇచ్చినట్టు నిరూపిస్తే శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేస్తానని సవాల్ చేస్తున్నాను. ఈ సవాల్‌ను స్వీకరించే దమ్ము వైసీపీ నాయకులకు ఉందా? దమ్ముంటే జగన్ రెడ్డి రాయలసీమకు ఏం చేశాడో చెప్పలేని వైసీపీ దద్దమ్మలను గ్రామాల్లో తిరగనీయకుండా తరిమి తరిమికొట్టాలి.' అని రాంగోపాల్ రెడ్డి కోరారు.

# నదీ పరివాహక ప్రాంతంలో ఇళ్ల స్థలాల కేటాయింపుపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- **సొంత నిధులతో రోడ్ల నిర్మాణం.. బిల్లుల మంజూరులో అధికారుల నిర్లక్ష్యం**
- **వారసత్వ భూమిని మింగేసిన కబ్జాదారులు... న్యాయం చేయాలని వినతి**
- **అర్జీలు స్వీకరించిన గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

నెల్లూరుకు చెందిన ప్రశాంతి అర్జీ... గత ప్రభుత్వ హయాంలో "పేదలందరికీ ఇళ్లు" పథకం కింద మాకు ఇంటి స్థలం కేటాయించారు. అది నివాసానికి ఏమాత్రం యోగ్యమైనది కాదు. ఆ స్థలం పెన్నా పరివాహక ప్రాంతంలో నది పక్కనే ఉన్న కట్టపై ఉంది. దీంతో సమస్యలు ఎదుర్కొంటున్నాం. పెన్నా నదికి వరదలు వచ్చిన ప్రతిసారీ వరద నీరు మాకు కేటాయించిన స్థలాన్ని ఆనుకునే ప్రవహిస్తోంది. అక్కడ ఇల్లు కట్టుకుని నివసించడం ప్రాణాలతో చెలగాటం ఆడటమే అవుతుంది. ఆ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండడంతో ఇసుక మాఫియా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తోంది. అక్కడ అనేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. దీంతో అక్కడ నివసించడం మహిళలకు, కుటుంబాలకు ఎంతమాత్రం సురక్షితం కాదు. ఆ ప్రాంతంలో ఉండటానికి కనీస వసతులు కూడా లేవు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు మాకు వేరేచోట స్థలం కేటాయించే విషయంలో ఎలాంటి పురోగతి లేదు.

కర్నూలు జిల్లా ఆస్పరి మండలం ముత్తుకూరు గ్రామానికి చెందిన కె.హరినారాయణ వినతి... టీడీపీపై ఉన్న అభిమానంతో గత ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అహర్నిశలూ శ్రమించాను. గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులతో పనులు చేశాను. 2019 ఎన్నికల్లో వైసీపీకి 475 ఓట్ల మెజారిటీ వచ్చిన నా గ్రామంలో 2024 ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి పోరాడి 225 ఓట్ల మెజారిటీని తెలుగుదేశం పార్టీకి అందించడంలో కీలక పాత్ర పోషించాను. ఈ క్రమంలో గత ప్రభుత్వ నాయకుల నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాను. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామంలో ప్రజా అవసరాల నిమిత్తం గ్రావెల్ రోడ్లు వేయించాను. ఈ పనులను సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్, పంచాయతీ కార్యదర్శి తనిఖీ చేసి కొలతలు కూడా తీసుకున్నారు. పనులు పూర్తై ఎస్టిమేషన్లు సిద్ధంగా ఉన్నప్పటికీ బిల్లులు చేయమని కోరితే ఎంపీడీవో, ఈవో కాలయాపన చేస్తున్నారు.

అనంతపురానికి చెందిన భాస్కరమ్మ అర్జీ... మా మావగారు నాగప్ప, వీరన్న కలిసి 1953వ సంవత్సరంలో గంగినేనిపల్లి గ్రామంలో 24 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు చేశారు. ఈ భూమి పాత సర్వే నంబర్లు 13, 14, కొత్త సర్వే నంబర్లు 57, 19 పరిధిలో ఉంది. 1984లో ఈ 24 ఎకరాల భూమిని పంచుకోగా నాగప్పకు 12 ఎకరాలు, వీరన్నకి 12 ఎకరాలు వచ్చాయి. అప్పట్నుంచీ ఎవరి భూమిని వారు సాగు చేసుకుంటూ ఉండేవారు. గత పది సంవత్సరాల నుంచి వీరన్న వారసులు మా వాటాకు రావాల్సిన భూమిని ఆక్రమించుకుని మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ భూ వివాదంపై మేము న్యాయస్థానాన్ని ఆశ్రయించగా 2004 నుంచి 2015 వరకు సివిల్ కోర్టులో, 2015 నుంచి 2018 వరకు జిల్లా కోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఈ భూమిపై విచారణ జరిపి మాకు అనుకూలంగా తీర్పునిచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో ఆ తీర్పులు అమలు కావట్లేదు. మేము మా భూమిని సాగు చేసుకోవాలని ప్రయత్నించినప్పుడు వారు అడ్డుకుంటూ తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

కర్నూలు జిల్లా ఆలూరు మండలం హులేబీడుకు చెందిన మాలాభి విజ్ఞప్తి... మా గ్రామంలోని సర్వే నెం.317, ఖాతా నెం.1772లో మాకు వ్యవసాయ భూమి వుంది. దానికి సంబంధించి గతంలోనే మేము ప్రభుత్వ సర్వే అధికారులకు రుసుము చెల్లించి, నిబంధనల ప్రకారం సర్వే చేయించుకున్నా ము. అప్పుడు వచ్చిన సర్వే అధికారులు భూమిని పూర్తిగా కొలిచి ఎక్కడెక్కడ సరిహద్దులు ఉన్నాయో స్పష్టంగా నిర్ధారించారు. అయితే మా భూమి పక్కన ఉన్న యజమానులు ఆ సర్వే వివరాలను అంగీకరించకుండా మాకు సహకరించట్లేదు. దీనివల్ల అధికారులు నిర్ణయించిన చోట సరిహద్దు రాళ్లు వేయడం మాకు సాధ్యం కావట్లేదు. మేము సరిహద్దు ఏర్పాటు చేసుకునే ప్రయ త్నం చేసినప్పుడు వారు అడ్డుపడుతూ గొడవకు దిగుతున్నారు. దీనివల్ల భవిష్యత్తులో భూమి విషయంలో పెద్ద గొడవలు జరిగే అవకాశం ఉంది. కావున తమరు చొరవ తీసుకుని ప్రభుత్వ సర్వే రికార్డుల ప్రకారం మా భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసుకునేలా తమకు తగిన రక్షణ కల్పించాలని కోరారు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా... మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# హంతకుడు అనంతబాబుకు జగన్‌రెడ్డి ఆశ్రయం

- **దళిత ద్రోహులు వైసీపీ నాయకులు**
- **పోలీసులకు అప్పగించకుంటే**
- **ఆ పార్టీకి భవిష్యత్తు ఉండదు**
- **ఉరిశిక్ష విధించి న్యాయం చేయాలి**
- **లేకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం**
- **దళిత సంఘాల నాయకుల ధ్వజం**

పార్వతీపురం(చైతన్యరథం): జగన్ ప్రభుత్వంలో దళితులకు అడుగడుగునా అన్యాయం జరిగిందని, ఆ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటన దళితులు ఎప్పటికీ మరిచిపోలేరని దళిత సంఘాల నాయకులు విమర్శిం చారు. పార్వతీపురంలో వారు మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి నిందితుడికి తన ఇంట్లో ఆశ్రయమివ్వడం దళితుల పట్ల తనకున్న వ్యతిరేకతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. అలాగే వైద్య పరికరాలు అడిగిన ఓ డాక్టర్‌ను కిరాతకంగా నడి రోడ్డుపై హింసించారని గుర్తు చేశారు.

వైసీపీ పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా జగన్ తన నైజాన్ని మార్చుకుని అనంతబాబును పోలీసులకు అప్పగించాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే వైసీపీకి రాష్ట్రంలో భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత వర్గాలకు అండగా నిలు స్తోందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసిన ఎమ్మెల్సీ అనం తబాబును శిక్షించడానికి చర్యలు తీసుకుంటుండటం ప్రశంసనీ యమని పేర్కొన్నారు.

**రంపచోడవరంలో నిరసన**

రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం మండలం నందు అంబేద్కర్ విగ్రహం దెగ్గర ఎస్సీ సామాజికవర్గానికి చెందిన దళిత నాయకులు కలిసి అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాల ని నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీకి, జగన్‌కు వ్యతిరే కంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.



**అనపర్తి అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన**

అనపర్తి: హంతకులంటే జగన్‌కు ఎందుకు అంత ప్రేమ అని దళిత సంఘాల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనపర్తి కెనాల్ రోడ్‌లో ని అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాలని నిరసన తెలిపారు.

**కురుపాం, గోపాలపురంలో నిరసన కార్యక్రమాలు**

నియోజకవర్గం కేంద్రమైన కురూపంలో అంబేద్కర్ విగ్రహం దెగ్గర ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన దళిత/ గిరిజన నాయకులు కలిసి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. గోపాలపురం మండలం వెల్లచింతలగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

**జగ్గంపేటలో దళిత సంఘాల నిరసన ర్యాలీ**

జగ్గంపేట టౌన్ అంబేద్కర్ నగర్ నుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వచ్చి విగ్రహం ఎదురుగా దళిత సంఘాలు, జగంపేట మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేశారు. సాక్షులను బెదిరి స్తున్న ఎమ్మెల్సీ అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**ఏకతాటిపైకి అంబేద్కర్ వాదులు**

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం దళిత సంఘాలు అంబేద్క ర్ వాదులు అందరూ కలిసి ధవలేశ్వరం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత ప్రభుత్వంలో జగన్ అండ చూసుకుని దళితుల మీద దాడులు హత్యలు చేసి యథేచ్ఛగా బెయిల్ తీసుకుని బయట తిరుగుతూ భయపెట్టిన జగన్ ప్రభు త్వాన్ని దళితులందరూ ఏకమై గద్దె దింపి గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. జగన్ అండదండలతో బయట తిరుగుతున్న అనంత బాబు సాక్షులను డబ్బులు తీసుకోవాలని బెదిరిస్తూ ఒప్పుకోకపోతే చంపేస్తామంటున్నారు. ఆయనను వెనకేసుకొస్తున్న జగన్‌రెడ్డిని చరిత్ర క్షమించదని హెచ్చరించారు. బెయిల్ రద్దు చేసి అరెస్టు చేసి ఉరిశిక్ష విధించి దళితులకు మనోధైర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతబాబును శిక్షించకపోతే ఇదే దళితులు అందరూ ఏకమై న్యాయాన్ని చేతిలో తీసుకుని చేసే ఉద్యమం తీవ్ర రూపం దాల్చుతుందని వైసీపీ పార్టీ, జగన్‌ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గానికి చెందిన నాయకు లు తలారి మూర్తి, జల్లి కృపారావు, రొంపిచర్ల ఆంటోని, మద్దామని కాయల సత్యనారాయణ, గాలి వెంకటేశ్వరరావు, దళిత సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, కుసుమ సాయిబా బా, నాయన సూర్యారావు, ఈతకోట రాజ్‌కుమార్, కొడమంచిలి సూర్య, ముచ్చి సురేష్, శీలం రవి, ఇప్పర్తి శీను, ముమ్మిడివరపు మహాలక్ష్మి, పీతల ముత్యాలరావు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి, వైసీపీపై భగ్గుమన్న దళిత సంఘాలు






- దళిత హంతకుడికి అండగా ఉంటున్నారని ఆగ్రహం
- రాష్ట్రవ్యాప్తంగా రెండోరోజూ నిరసన జ్వాలలు
- అనంతబాబును అరెస్టు చేయాలని డిమాండ్
- సాక్షులకు రక్షణ కల్పించాలని ఆందోళన
- రెండురోజుల్లో లొంగకుంటే నిరసనలు తీవ్రతరం
- తాడేపల్లి వైసీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక
- అనంతబాబుపై జగన్‌కు ఎందుకంత ప్రేమ అని ధ్వజం

అమరావతి (చైతన్యరథం): దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారంపై రెండోరోజూ రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు, దళిత నాయకులు, రాజకీయ పార్టీలు భారీ ఎత్తున నిరసనలకు దిగాయి. సాక్షులను బెదిరించడం, డబ్బు ఆశ చూపించి కేసును ప్రభావితం చేసేం దుకు ప్రయత్నించిన అనంతబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రంపచోడవరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్ర హం వద్ద ఎస్సీ వర్గానికి చెందిన దళిత నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. నిందితుడు అనంతబాబును వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వారు నినదించారు. అటు అనపర్తి కెనాల్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా దళిత సంఘాలు భారీగా మోహరించి ఆందోళన నిర్వహించాయి. హంతకుల పట్ల మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఎందుకు అంత ప్రేమని ప్రశ్నించారు. కాకినాడ రూరల్ కురూపం మండలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల నాయకులు ఐక్యంగా తరలివచ్చి నిందితుడిని వెంటనే కటకటాల వెనక్కి నెట్టాలని డిమాండ్ చేస్తూ నిరసనలు జరిపారు. గోపాలపురం నియోజకవర్గం వెల్లచింతలగూడెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ప్రతి నిధులు శాంతియుతంగా తమ నిరసనను తెలిపారు. కాకినాడ రూరల్ పరిధిలోని ఇంద్రపాలెం బ్రిడ్జి వద్ద భారీ ర్యాలీ నిర్వహించి అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తుని నియో జకవర్గం సాలూరు పట్టణంలోని కొండవారి పేటలో దళిత సంఘా లు భారీ ధర్నా నిర్వహించి రహదారిని దిగ్బంధం చేశాయి. సాలూరు టౌన్‌లో కూడా ఎస్సీ, ఎస్టీ నాయకులు కలిసి నిరసన జరిపి అనంతబాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

### పి.గన్నవరంలో భారీఎత్తున దళిత నాయకుల ర్యాలీ

పి.గన్నవరం నియోజకవర్గం కొత్తపేటలో రామారావుపేట నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 250 మందికి పైగా కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నిందితుడిని తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించి విచారించాలని డిమాండ్ చేశారు. పి.గన్నవరం సెంటర్‌లో ఆందోళన చేపట్టిన నిరసన కారులు నిందితుడి బెయిల్ రద్దు చేసి వెంటనే జైలుకు పంపాలని కోరారు. రాజోలులో దళిత సంఘాలు ఏకమై నిరసనలు చేపట్టి బాధితులకు అండగా ఉంటామని ప్రకటించాయి.

### కొవ్వూరులో ట్రాఫిక్‌ను స్తంభింపజేసిన దళిత నాయకులు

కొవ్వూరు నియోజకవర్గం ప్రత్తిపాడులో మహాసేన రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో రెండురోజుల గడువు విధిస్తూ అల్టిమేటం జారీ చేశారు. ముమ్మిడివరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన అనంతరం భారీ ప్రదర్శనగా వెళ్లి స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కొవ్వూరు వాటర్ ట్యాంక్ సెంటర్ వద్ద నిరసనకారులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కాకినాడ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో టీడీపీ నాయకుడు రాజేష్ మహాసేన విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంత బాబును కేవలం రెండురోజుల్లోనే చట్టానికి అప్పగించకపోతే తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చ రించారు. జగన్‌రెడ్డి నేరస్తులను కాపాడుతున్నారని, జగన్ అండ తోనే నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. దళితుల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ సమావేశం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది.

### ఉరి తీయాలంటూ అమలాపురంలో నిరసనలు

అమలాపురం పార్క్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగి న నిరసనలో సిట్ విచారణ అంశాలను ప్రస్తావించారు. సుబ్రహ్మ ణ్యం మృతదేహంపై 31 గాయాలు ఉన్నాయని సిట్ నివేదికలో తేలిందని, ఇది ఘోరమైన హత్యని వారు మండిపడ్డారు. రామ చంద్రపురం మెయిన్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి నిందితుడిని ఉరితీయాలని డిమాండ్ చేశారు. మండపేట లో కూడా దళిత నాయకులు ఆందోళనలు నిర్వహించి అనంత బాబు బెయిల్ తక్షణమే రద్దు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఈ ఉద్యమం న్యాయం జరిగే వరకు కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

### విజయవాడలో బహుజన జేపీసీ భారీ ర్యాలీ

విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద దళిత సంఘాలు, బహుజన జేఏసీ నాయకులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్‌ను చంపి ప్రమా దంగా చిత్రీకరించడం అత్యంత పాశవికమని మండిపడ్డారు.

### విశాఖలో దళిత సంఘాల నిరసనలు

విశాఖపట్నంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దళిత విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించాయి. అనంతబాబు బెయిల్ రద్దు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు

### తిరుపతిలో మౌన ప్రదర్శన

ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో దళిత సంఘాలు కళ్లకు గంతలు కట్టుకుని మౌన ప్రదర్శన నిర్వహించి తమ నిరసనను వినూత్నంగా తెలిపారు. అనంతబాబును ఎమ్మెల్సీ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాయి.

### మన్యంలో దళిత సంఘాలు ఆగ్రహజ్వాలలు

పార్వతీపురంలో కూడా దళిత సంఘాల నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభు త్వంలో దళితులకు అడుగడుగునా అన్యాయం జరిగిందని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్ర హ్మణ్యాన్ని కిరాతకంగా హత్య చేసి "డోర్ డెలివరీ" చేసిన ఘటన దళిత సమాజం ఎప్పటికీ మరిచిపోదని పేర్కొన్నారు. అనంతబాబుకు జగన్ ఆశ్రయం ఇవ్వడం దళితుల పట్ల ఉన్న వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. గతంలో కూడా వైసీపీ పాలనలో దళితులపై అనేక అన్యాయాలు, దాడులు జరిగాయని గుర్తుచేశారు.

### రాజమండ్రిలో అంబేద్కర్ వాదుల నిరసన

రాజమండ్రి రూరల్ నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాలు, అంబేద్కర్ వాదులు ధవళేశ్వరం గ్రామంలో సమా వేశం నిర్వహించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమా వేశంలో దళిత నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో దళితులపై దాడులు, హత్యలు జరిగి నిందితులు సులభంగా బెయిల్‌పై బయట తిరుగుతూ దళితులను భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. రాజ్యాంగం ఇచ్చిన ఓటుశక్తితో అలాంటి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పామని పేర్కొన్నారు. అయినప్పటికీ అదే ధోరణి కొనసాగిస్తూ ఎమ్మెల్సీ అనంతబాబు మరో దళితుడిని కిరాతకంగా హత్య చేసి ఇప్పుడు సాక్షులను బెదిరిస్తూ డబ్బు ఆశ చూపిస్తున్నాడని మండిపడ్డారు. జగ్గంపేట, సామర్లకోట తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద దళిత సంఘాలు ధర్నాలు, ర్యాలీలు నిర్వహించాయి. అల్లూరి సీతారాం జిల్లా అరకు, పాడేరు, కురుపాం, సాలూరు, రంపచోడవరం వంటి గిరిజన ప్రాంతాల్లో కూడా దళిత, గిరిజన నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జగ్గంపేటలో అంబేద్కర్ నగర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి "దళిత ద్రోహి" అంటూ నినా దాలు చేశారు. అనపర్తి, గోపాలపురం, ప్రత్తిపాడు, రాజానగ రం, దివాన్ చెరువు వంటి ప్రాంతాల్లో కూడా విస్తృతంగా నిరసనలు కొనసాగాయి. న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దళిత సంఘాలు స్పష్టం చేశాయి.

హంతకుడు అనంతబాబుకు లీకులు

## సర్వవరం ఇన్‌ఛార్జి సీఐపై వేటు

కాకినాడ(చైతన్యరథం): సర్వవరం ఇన్‌ఛార్జి సీఐ రవికుమార్‌పై ఉన్నతాధికారులు బదిలీ వేటు వేశారు. వెంటనే ఆయన వీఆర్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ అనంతబాబుతో ఇన్‌ఛార్జి సీఐ రవికుమార్‌కు సన్నిహిత సంబం ధాలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించినట్లు అనంతబాబుపై ఇప్పటికే కేసు నమోదైంది. మంగళవారం ఆయనను అరెస్టు చేసేందుకు పోలీసులు వెళ్లేలోపే అనంతబాబు పరారైనట్లు సమాచారం. పోలీసుల నుంచి ముందుగానే సమాచారం అందడంతోనే ఆయన తప్పించుకున్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఇన్‌ఛార్జ్ సీఐ రవికుమార్‌ను కేసు విచారణ నుంచి తొలగించారు. ఇకపై ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను తుని రూరల్ సీఐ చెన్నకేశవ రావుకు అప్పగించినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. తనపై నమోదైన కేసును రద్దు చేయాలని కోరుతూ అనంతబాబు హైకో ర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరగనుంది.

# నేరస్తులకు కొమ్ముకాస్తున్న జగన్





- రాష్ట్రంలో ఆయనను ఎక్కడా తిరగనివ్వం
- అనంతబాబు రెండురోజుల్లో లొంగిపోవాలి
- లేదంటే తాడేపల్లి కార్యాలయం ముట్టడిస్తాం
- కాకినాడ దళిత నాయకుల హెచ్చరిక
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

కాకినాడ (చైతన్యరథం): కాకినాడ నగరంలో డ్రైవర్ దళిత సామాజిక వర్గానికి చెందిన వీధి సుబ్రమణ్యం హత్య కేసులో ముద్దాయిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు రెండురోజుల్లో లొంగిపోవాలని లేని పక్షంలో తాడేపల్లిలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని లక్షలాదిమంది దళితులతో ముట్టడిస్తామని కాకినాడకు చెందిన దళిత నాయకులు స్పష్టం చేశారు. అలాగే నేరస్తుడైన అనంత బాబును కాపాడుతున్న మాజీ సీఎం జగన్ దళితులకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆయనను కూడా అడ్డు కుంటామని వారు హెచ్చరించారు. గురువారం కాకినాడలో కాస్మోపాలిటన్ క్లబ్లో అనంతబాబుని కాపాడుతున్న కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సీఎం జగన్ పైన పలు విమర్శలు చేశారు. అలాగే జగన్ హయాంలో దళితులపై దాడులు చేసిన వారికి పదవులు ఇవ్వడం ఇచ్చి వారిని ప్రోత్స హిస్తున్నట్లు పేర్కొన్నారు. దళితుల్ని హత్యలు చేస్తున్న వైసీపీ చెందిన నాయకులను దళిత వాడల్లో తిరగనీయమంటూ వారు హెచ్చ రించారు. చంద్రబాబు దళితులలో రక్షణ కోసం పనిచేయడంతో తామంతా టీడీపీలో ఉన్నామన్నారు. ఇదే తరహా దాడులు జరిగితే జగన్, వైసీపీలకు దళితులే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు సరిపల్లి రాజేష్, అంబటి చిన్నా, పలివెల రవి అనంతకుమార్, పోలేపల్లి జగన్, కొల్లాబత్తుల అప్పారావు, బంగారు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## తునిలో అంబేద్కర్ విగ్రహాల ఎదుట ధర్నా

తుని పట్టణంలో గల స్థానిక కొండవారిపేటలో అంబేద్కర్ విగ్రహాల ఎదుట దళిత ప్రజలు దళిత సంఘాలు ఎమ్మెల్సీ అనంత బాబుకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హతమార్చిన కేసులో బెయిల్‌పై బయట తిరుగుతూ బెయిల్ నిబంధనలను ఉల్లంఘించి సాక్షులను ప్రలోభాలకు గురిచేస్తూ కేసును నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్న అనంతబాబు దంపతులను తక్షణ మే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరగాలని, అనంతబాబుకు, నేరస్తులకు కొమ్ముకాస్తున్న జగన్‌రెడ్డి తీరుపై దళిత సంఘాలు, నాయకులు నిరసనలు నిర్వహించారు.

## అనంతబాబును అరెస్టు చేయాలని దళితుల ర్యాలీ

కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెం బ్రిడ్జి అంబేద్కర్ విగ్రహం వద్ద ర్యాలీ నిర్వహించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సాక్షులను బెదిరిస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మండపేటలో దళిత సంఘాల నిరసన

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ రద్దు చేసి తక్షణమే అరెస్ట్ చేయా లని కోరుతూ మండపేట మెయిన్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగన్‌రెడ్డి నిందితులకు కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు.











# రేపు దెందులూరుకు సీఎం చంద్రబాబు

- ❑ ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో ప్రజావేదిక
- ❑ కేడర్‌తో సమావేశమయ్యే అవకాశం
- ❑ సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే, ఎస్పీ

ఏలూరు(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 25న దెందులూరు పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో హెలీప్యాడ్‌కు, సభ నిర్వహణకు అనువైన స్థలం ఎంపిక కోసం గోపన్నపాలెంలోని ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని, గోపన్నపాలెంకు సమీపం లోని పెదవేగి మండలం లక్ష్మీపురం పరిధిలోని దెందులూరు మార్కెట్ యార్డు స్థలాన్ని కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్‌లతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం రాత్రి పరిశీలించారు. వీటిలో హెలీప్యాడ్‌తో పాటు ప్రజావేదికను ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో నిర్వహించడానికి అనువుగా ఉంటుందని భావించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నా రు.



జనాభా నిర్వహణ (పాపులేషన్ మెయింటెనెన్స్)కు సంబం ధించి సీఎం పర్యటన ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. గోపన్నపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అక్కడే ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శిస్తారని చెబుతున్నారు. అనంతరం కేడర్‌తో సమావేశమయ్యే అవకాశం ఉంటుందని, దీనికోసం దెందులూరు మార్కెట్ యార్డు అనువుగా ఉంటుందని భావించి ఆ దిశగా అధికారులు పరిశీలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత చంద్రబాబు తొలిసారి దెందులూరు నియోజకవర్గానికి రానున్న సందర్భంలో టీడీపీ కేడర్ ఉత్సాహంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గతంలో 2016, ఏప్రిల్ 23న సీఎంగా చంద్రబాబు నాయుడు పోలవరం కుడికాలువ పనుల పరిశీలనకు వచ్చారు. అప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సిమెంట్ రహదారుల నిర్మా ణం చేపట్టగా 500 కిలోమీటర్ల మేర పూర్తయిన నేపథ్యంలో దానికి సంబంధించిన పైలాన్‌ను పెదవేగి మండలం ముండూరులో ఆవిష్కరించారు. పదేళ్ల తర్వాత సీఎం చంద్రబాబు దెందులూరు నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగా చర్యలు చేపట్టింది. స్థల పరిశీలనలో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలతో పాటు జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మితా, ట్రైనీ ఐపీఎస్ జయశర్మ, దెందులూరు తహసీల్దారు సుమతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నాదెండ్లకు మంత్రి కొండపల్లి ఘననివాళి



హైదరాబాద్ (చైతన్యరథం): సమైక్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నాదెండ్ల భాస్కరరావు అంత్యక్రియలు గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూల న, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండప ల్లి శ్రీనివాస్ నాదెండ్ల పార్థివదేహానికి నివాళులర్పించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా కొండపల్లి మాట్లాడుతూ సీనియర్ రాజకీయ వేత్తను కోల్పోవడం మన దుర్భృష్టకరమని వ్యాఖ్యానించారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న దుర్గేష్



జూబ్లీహిల్స్‌లో మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు పార్థివదేహాన్ని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించి నివాళు లర్పించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొ న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాప్రతినిధిగా, ముఖ్యమంత్రిగా నాదెండ్ల భాస్కరరావు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, విషాదం నుంచి వారి కుటుంబసభ్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఉత్కంఠగా మంగళగిరి వాలీబాల్ లీగ్





మంగళగిరి (చైతన్యరథం): తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగ ణంలో కొనసాగుతున్న మంగళగిరి వాలీబాల్ లీగ్-4 టోర్నమెంట్ నాలుగవ రోజు ఫైనల్స్‌ను తలపించేలా కొనసాగాయి. మొత్తం 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా జరిగాయి. అవెంజెర్స్ నవులూరు, సురేష్ యూత్ మోరంపూడి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సురేష్ యూత్ మోరంపూడి జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. స్టార్ యూత్ నవులూరు మరియు సీకే హై స్కూల్ జట్ల మధ్య జరిగిన పోటీలో స్టార్ యూత్ నవులూరు టీమ్ గెలుపొందింది. బీజేఆర్ యూత్ పెదవడ్లపూడి, ఆల్ స్టార్స్ చిన కాకాని జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బీజేఆర్ యూత్ పెదవడ్లపూ డి టీమ్ విజయం సాధించింది. మన్నం అశోక్ యూత్ ఈమని మరియు ఫ్యాక్టరీ బుల్స్ తాడేపల్లి టౌన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మన్నం అశోక్ యూత్ ఈమని టీమ్ ఆధిపత్యం చాటింది. కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు, వల్లభనేని వెంకటరావు యూత్ జట్ల మధ్య జరిగిన పోటీ ఫైనల్స్ తలపిం చేలా జరుగగా హోరాహోరీ పోరులో కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు టీమ్ విజయం సాధించింది, టీమ్ హల్క్ రత్నాల చెరువు, లెవెన్ రైజర్స్ కృష్ణాయపాలెం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమ్ హల్క్ రత్నాల చెరువు టీమ్ గెలుపొందింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు. మంగళగిరి వాలిబాల్ లీగ్-4 టోర్నమెంట్ రోజురోజుకు మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది.

# శరవేగంగా సీతాకోకచిలుక ప్రాజెక్టు పనులు

- ప్రాజెక్టు ముఖద్వారం వద్ద ఆర్చి నిర్మాణం
- దాదాపు ఎనిమిది ఉడెన్ కాటేజీలు పూర్తి
- 15లోగా అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు

విశాఖపట్నం/అనంతగిరి (చైతన్యరథం): మండలంలోని మర్ధగుడ చాపరాయి సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో సీతాకోక చిలుక ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. పర్యాట కులను ఆకర్షించేలా చక్కని వసతి కల్పించేలా అటవీ శాఖాధి కారులు ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నారు. వచ్చే నెల 15వ తేదీలోగా పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మర్ధగుడ చాపరాయిని ఆనుకుని దట్టమైన అటవీ ప్రాంతంలో సీతాకోకచిలుక ప్రాజెక్టు ఉంది. 2022లో ఎకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా సింహాద్రి ఎన్టీపీసీ సహకారంతో రూ.5.5 కోట్లతో అటవీ శాఖాధికారులు ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ప్రారంభంలో పనులు శరవేగంగా జరిగినా ఆ తరువాత దాదాపు రెండేళ్లు వివిధ కారణాలతో పనులకు ఆటంకం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే కాఫీ హౌస్, ఎనిమిది ఉడెన్ కాటేజీలు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు, గ్రావిటీ తాగునీటి పథకం, వాటర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణం, ప్రాజెక్టు ముఖద్వారం వద్ద ఆర్చి, లోపల రహదారి పనులు జరిగాయి. చాపరాయిని ఆనుకుని రెస్టారెంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అలాగే మరో రెండు ఉడెన్ కాటేజీల పనులు జరుగుతున్నాయి. మర్ధగుడ వీఎస్ఎస్ (వనసంరక్షణ సమితి)లో సుమారు 80 మంది సభ్యులు ఉన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తరువాత వీరికి ఉపాధి లభించనుంది. కాగా వచ్చే నెల 15వ తేదీలోగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నామని అనంతగిరి అటవీ రేంజర్ సుధీర్ తెలిపారు. ఇది అటవీశాఖకు ప్రత్యేక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు.




### ప్రాజెక్టు విశేషాలు

ఎకో కాటేజీలతో పాటు నాన్ టింబర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్మించనున్నారు. ఓపెన్ బటర్‌ఫ్లై గార్డెన్, ఆర్కిడేరియం, ఔషధ మొక్కల వనం, వాచ్ టవర్, సీతాకోకచిలుకలకు మకరంధం కోసం పుష్పజాతుల పెంపకం చేపట్టనున్నారు. తూర్పుకనుముల్లోని జీవవైవిధ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టడీ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. సేంద్రీయ అటవీ ఉత్పత్తులను విక్రయించేందుకు దుకాణ సముదాయాలు ఏర్పాటు చేయనున్నారు.

# కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం మానుకోండి

**● ప్రతిపక్షాల ఆరోపణలపై మండిపడ్డ విశాఖ టీడీపీ నేతలు**



విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై వైసీపీ బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, లేందటే ప్రజలే మరోసారి తగిన బుద్ధి చెబుతారని విశాఖపట్నం జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం వ్యాఖ్యానించారు. గురువారం విశాఖపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్లలో వైసీపీ ప్రజల్ని దోచుకుందని, అప్పుడు గంగారాం ఎందుకు నోరు విప్పలేదు? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేసే, చేస్తున్న అభివృద్ధి చూసి వామపక్షాలు ఓర్వలేకపోతున్నాయని, నడకమీద పన్ను అనే మాటలు మీద ఆధారాలు చూపాలని, విశాఖపట్నానికి రెండు ఆణిముత్యాలు ఒకటి ఆంధ్ర యూనివర్సిటీ, రెండు గీతం యూనివర్సిటీ అని, కూటమి ప్రభుత్వం వైసీపీ లాగ భూ దందాలు చేయడం లేదన్నారు.

బీజేపీ నాయకులు పరశురాం మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి రెండూ విధాలుగా దూసుకెళ్తుందని, గీతం యూనివర్సిటీ మంచి పేరు ఉన్న యూనివర్సిటీ అని, ప్రభుత్వం కళ్ళు ఏం మూసుకోలేదని, అన్నీ చూస్తూనే ఉంటుందన్నారు. దేశంలో విశాఖకు ప్రత్యేకస్థానం ఉందన్నారు.

జనసేన నాయకులు ఉషాకిరణ్ మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా పోరాడుతున్న మహిళా బిల్లు విషయంలో... వామ పక్షాలు క్షమాపణ చెప్పాలని, వికసిత భారత లక్ష్యంగా... ముందుకు వెళ్తున్నారని అన్నారు. గంగారం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, దయ్యాలు వేదాలు వెల్లడిస్తున్నట్టుగా వైసీపీ చేష్టలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వ కార్యదర్శి పుచ్చ విజయకుమార్ మాట్లాడుతూ... గంగారం చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, మడసరలోవ చుట్టూ గోడ నిర్మాణంలో మేయర్, డిప్యూటీ మేయర్ 30% కమిషన్ తీసుకుంటే అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. వైసీపీ నాయకులు భూముల కోసం గత ప్రభుత్వం చెత్త మీద కూడా పన్నులు వేశారని మండిపడ్డారు. రాజధాని పేరుతో వైసీపీ నాయకులు మూడు ముక్కలాట, మావిగన్ అంటూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీలో ఏకంగా 45 డిగ్రీల ఎండ...

## పలు జిల్లాలకు హెచ్చరికలు



ఏపీలో సూర్యుడి భగభగలు కొనసాగుతున్నాయి.. రాష్ట్రంలో మాడుపగిలేలా ఎండల తీవ్రత కనిపిస్తోంది. కొద్దిరోజులుగా 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలకు తోడు వేడిగాలులు, ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. ఇటు అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు కూడా పడుతున్నాయి. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణసంస్థ తెలిపింది. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకపోవడం మంచిదని సూచిస్తున్నారు.. ఒకవేళ వెళితే జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత కొనసాగుతోంది.. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ కూడా పలు జిల్లాల్లో ఎండల తీవ్రత కొనసాగుతుందని.. వేడిగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నేడు 95 మండలాల్లో తీవ్ర వేడిగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. బుధవారం కడపలో అత్యధికంగా 44.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఏకంగా 202 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో 44.1 డిగ్రీలు, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏపీ ప్రజలు ఎండ తీవ్రత సమాచారం కోసం ఏపీఎస్డీఎంఏలోని కంట్రోల్‌రూమ్ 112 నంబర్‌కు.. 1070, 1800 4250101 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించింది ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ. ఏపీలో పలు జిల్లాలకు విపత్తుల నిర్వహణ సంస్థ పిడుగుపాటు హెచ్చరికలు జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. 40-60కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉంది కాబట్టి పొలాలకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.. చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఏపీలో ఓ వైపు ఎండలు, మరోవైపు వేడిగాలులు, ఇటు ఉక్కపోతతో జనాలు ఇబ్బందిపడుతున్నారు. కొద్దిరోజులుగా సాయంత్రం వరకు ఎండల తీవ్రత కనిపిస్తోంది.. ఆ తర్వాత వాతావరణం మారిపోయి ఉన్నట్టుండి వర్షాలు పడుతున్నాయి. ఈ విభిన్నమైన వాతావరణంతో ఉక్కపోత అనిపిస్తోంది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఎండ దెబ్బకు జనాలు అల్లాడిపోతున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకపోవడం మంచిదని సూచిస్తున్నారు. ఒకవేళ వస్తే కనుక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# జూన్ నుంచి కొత్త పింఛన్ల దరఖాస్తులు !

అమరావతి (చైతన్యరథం): ఏపీలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి కూటమి ప్రభుత్వం శుభవార్త అందించింది. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు జూన్ నుంచి అవకాశం కల్పించనుంది. ఆ నెల నుంచి కొత్త పింఛన్లను మంజూరు చేసేందుకు సిద్ధమవుతోంది. ముందుగా వితంతువులు, దివ్యాంగులకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించనుంది. ఆ తర్వాత వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. జూన్ 12వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. దీంతో ఆ రోజు నుంచి వితంతు పింఛన్లను మంజూరు చేయాలని భావిస్తోంది. రాష్ట్రంలో 1.53 లక్షల మంది వితంతు పింఛన్ కోసం అర్హత సాధించినట్లు ప్రభుత్వం గుర్తించింది. వీళ్లు పింఛన్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు రెడీ అవుతుండటంతో.. వారందరికీ లబ్ది చేకూరనుంది.

### తొలుత వితంతు పింఛన్లు జారీ

1.53 లక్షల మందికి పింఛన్లు అందించాలంటే నెలకు రూ.61 కోట్లు అవసరమవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ముందుగా వితంతువులకు పింఛన్లు మంజూరు చేయనుండగా.. ఆ తర్వాత దివ్యాంగులకు అందించనుంది. దివ్యాంగుల కోటాలో పింఛన్ల కోసం లక్ష మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక మొత్తం 28 కేటగిరీల్లో ప్రభుత్వం పింఛన్లను మంజూరు చేస్తోంది. వీటికి దాదాపు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశముంది. వీరందరికీ పింఛన్లను ఇవ్వాలంటే నెలకు రూ.400 కోట్ల వరకు ఖర్చు కానుంది. అంటే ఏడాదికి రూ.4,800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో ప్రభుత్వం ముందుగానే అంచనాలను సిద్ధం చేసుకుని కొత్త పింఛన్లను జారీ చేయాలని చూస్తోంది. అయితే రాష్ట్రంలో 6.50 లక్షల మంది దివ్యాంగుల కోటాలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

# ఫైనల్స్‌ను తలపించిన మంగళగిరి వాలిబాల్ లీగ్-4

**● నాలుగవ రోజు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు ప్రేక్షకులను అలరించిన పోటీలు**



మంగళగిరి (చైతన్యరథం): తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న మంగళగిరి వాలిబాల్ లీగ్-4 టోర్నమెంట్ నాలుగవ రోజు ఫైనల్స్‌ను తలపించేలా కొనసాగాయి. మొత్తం 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా నిర్వహించబడ్డాయి. మంత్రి నారా లోకేష్ సహకారంతో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సంబరాలలో భాగంగా వాలీబాల్ లీగ్ 4 నిర్వహణ అవేంజర్స్ నవులూరు మరియు సురేష్ యూత్ మోరంపూడి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సురేష్ యూత్ మోరంపూడి జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. స్టార్ యూత్ నవులూరు మరియు సీకే హై స్కూల్ జట్ల మధ్య జరిగిన పోటీలో స్టార్ యూత్ నవులూరు టీమ్ గెలుపొందింది. బీజేఆర్ యూత్ పెదవడ్లపూడి మరియు ఆల్ స్టార్స్ చినకాకాని జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బీజేఆర్ యూత్ పెదవడ్లపూడి టీమ్ విజయం సాధించింది. మన్నం అశోక్ యూత్ ఈమని మరియు ఫ్యాక్టరీ బుల్స్ తాడేపల్లి టౌన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మన్నం అశోక్ యూత్ ఈమని టీమ్ ఆధిపత్యం చాటింది. కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు మరియు వల్లభనేని వెంకటరావు యూత్ జట్ల మధ్య జరిగిన పోటీ ఫైనల్స్ తలపించేలా జరుగగా హోరహోరీ పోరులో కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు టీమ్ విజయం సాధించింది, టీమ్ హల్క్ రత్నాల చెరువు మరియు లెవెన్ రైజర్స్ కృష్ణాయపాలెం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమ్ హల్క్ రత్నాల చెరువు టీమ్ గెలుపొందింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు. మంగళగిరి వాలిబాల్ లీగ్-4 టోర్నమెంట్ రోజురోజుకు మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది.

### ప్రథమ బహుమతిగా రూ.లక్షన్నర

పోటీలలో గెలుపొందిన విజేతలకు నారా లోకేష్ స్ఫూర్తితో ప్రథమ బహుమతి కింద లక్ష న్నర రూపాయలను అరవపల్లి శ్రీనివాసరావు, ద్వితీయ బహుమతి కింద లక్ష రూపాయలు కోగంటి ప్రసాద్ తృతీయ బహుమతి కింద 50 వేలు నగదును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావుల సహకారంతో నగదు బహుమతులు అందించనున్నారు

ఈవెంట్ స్పాన్సర్లుగా శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తెనాలి డబల్ హార్స్ గ్రూప్, సిగ్నేచర్ డైన్, మంగళాద్రి డెవలపర్స్, సెలారా ఫైన్ జ్యూవెలరీ, మాన్విక్ హ్యాండీక్రాఫ్ట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిరాంతరయంగా అందించడం జరుగుతుంది. టోర్నమెంట్ వాటర్ బాటిల్స్ స్పాన్సర్‌గా జీ సత్యన్నారాయణ, ఫుడ్ స్పాన్సర్ గుత్త కిషోర్, స్నాక్స్ స్పాన్సర్‌గా షేక్ రియాజ్ లు తమ సేవలను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# నేటి నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు...

## ఎండ తీవ్రత నివారణకు జిల్లా విద్యాధికారులకు పలు సూచనలు



విజయవాడ (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బడులకు నేటి నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. రెండు రాష్ట్రాల్లోని బడులకు గురువారం చివరి పనిదినం. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు తెలంగాణ, ఏపీలోని పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వనున్నట్లు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. తిరిగి జూన్ 12న పాఠశాలలు తెరుచుకోనున్నాయి. అదే రోజు నుంచి 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఏపీలో వేసవి సెలవుల సమయంలో టీచర్ల బదిలీలు జరుగుతాయి. అనంతరం టీచర్లకు మారిన సిలబస్‌పై జూన్ మొదటి వారంలో శిక్షణ అందిస్తారు. అకడమిక్ కేలండర్ ప్రకారం ఈ ఏడాది వేసవి సెలవులను ప్రకటించింది. ఈ క్రమంలో విద్యార్థుల భద్రతపై విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. వేసవి సెలవుల్లో ఎండ తీవ్రత, చెరువులు, కాలువల వద్ద జరిగే ప్రమాదాల నివారణకు జిల్లా విద్యాధికారులకు పలు సూచనలు జారీ చేసింది. సెలవుల్లో కాలువలు, చెరువుల దగ్గరకు వెళ్లకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని, ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విద్యా సంవత్సరం చివరి రోజులోపు అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు భద్రతా చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది. సెలవుల్లో విద్యార్థులు కాలువలు, చెరువులు, నదులు, బావుల వద్దకు వెళ్లకూడదని, పెద్దల పర్యవేక్షణలోనే ఈతకు వెళ్లాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని వివరించారు. ఈ మేరకు పాఠశాల నోటీసు బోర్డులపై భద్రతా నియమాలను ప్రదర్శించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే తల్లిదండ్రులకు సైతం ఈ సూచనలు చెప్పి.. సెలవుల్లో పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని తెలిపారు. సెలవుల అనంతరం విద్యార్థులను జూన్ 12న పాఠశాలలకు పంపించాలని, ఈ మేరకు సెలవు టూర్లను ప్లాన్ చేసుకోవాలని వివరించారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# చదువు జీవితాన్ని మార్చే శక్తి.. కృషి, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు

**●గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి గన్నవరం బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్ పాలడుగు వెంకట వరప్రసాద్ సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. బైపిసి విభాగంలో రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం సాధించిన కేసరపల్లి చెందిన మోట్రు మౌనికకు రూ.25,000 బహుమతి అందించారు. కూచిపూడి ఐశ్వర్యకు రూ.10,000, ఎంపీసీ టాపర్ ఈలప్రోలు దివ్యకు రూ.10,000, జూనియర్ ఎంపీసీ టాపర్ సగ్గుర్తి మౌనికకు రూ.5,000 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ... కృషి, పట్టుదలతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. చదువు జీవితం మార్చే శక్తి అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. కేసరపల్లిలో నిరుద్యోగ యువతకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై శిక్షణ అందించమన్నామని, దీని ద్వారా మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని వివరించారు. అలాగే పరిశ్రమల ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సి డాక్ సెంటర్ ను గన్నవరానికి తీసుకురావడానికి ప్రయత్నాలు తుది దశ కు చేరుకున్నాయని వెల్లడించారు. పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే అభినందించారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు.

# మైలవరంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ

**●గడచిన రెండేళ్ళలో రూ.14.78 కోట్లతో అభివృద్ధి : ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



మైలవరం (చైతన్యరథం): మైలవరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తునట్లు, మైలవరం మండలంలో కూటమి ప్రభుత్వ హయాంలో గడచిన రెండేళ్లలో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రూ.14.78 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని బాలయోగి నగర్‌లో రూ.30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, రూ.10 లక్షల డి.ఎం.ఎఫ్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... మైలవరం మండల పరిధిలో గడిచిన రెండేళ్ళలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు. 10 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి రూ.3.60 కోట్ల ఆర్థికసంఘం నిధులు మంజూరు చేశామన్నారు. 53 సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులు రూ.7.58 కోట్లు మంజూరు చేశామన్నారు. రూ.1.10 కోట్ల డి.ఎం.ఎఫ్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు చేశామన్నారు. ముఖ్యంగా మైలవరంలో చిన్న హరిజనవాడ, దేవుని చెర్వు, బాలయోగి నగర్ లలో నూరుశాతం సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బాలయోగి నగర్లో పూర్తిస్థాయిలో సిమెంట్ రహదారులను నిర్మించినట్లు వెల్లడించారు. ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నిధుల సౌలభ్యత, సమస్యల తీవ్రతను బట్టి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రులు నారా లోకేష్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరులో అట్టహాసంగా భగీరథుని జయంతి



ఏలూరు (చైతన్యరథం): సగరులంతా రాష్ట్రాభివృద్ధిలో సమిష్టిగా భాగస్వాములై దివి నుండి భువికి గంగను రప్పించిన పట్టువీడని అపర భగీరథుని వారసత్వాన్ని నిలపాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. అప్పుడే కూటమి ప్రభుత్వం చేయాలనుకున్న సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఏలూరు 23వ డివిజన్ ఫిరంగుల దిబ్బ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భగీరథ మహర్షి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం భగీరథుని విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే చంటి,,, పూజాధికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని దీక్షకు, అకుంఠిత పోరాటపటిమకు భగీరథుడు ప్రతీకగా నిలిచారన్నారు. తాను చేయాలనుకున్న మంచి కోసం అపారమైన రీతిలో తపస్సును సాగించిన భగీరథుడు,,, దివి నుండి భువికి గంగను రప్పించారని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని సగరులంతా అందిపుచ్చుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ప్రస్తుత తరుణంలో ఉందని ఎమ్మెల్యే చంటి అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తోన్న మంచిని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు సంసిద్ధులు కావాలంటూ ఆయన పిలుపునిచ్చారు. సమాజం బాగుండాలని, రాష్ట్రం బాగుపడాలని కూటమి ప్రభుత్వం చేస్తోన్న విశ్వ ప్రయత్నానికి సగరులంతా కలిసి కట్టుగా ఉంటూ అండగా నిలవాలని ఆయన సూచించారు. సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాడిశెట్టి గోపీరావు మాట్లాడుతూ ఏలూరులో భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటులో మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. అదేమార్గంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కూడా సగరుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారంటూ ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి శ్రీనివాస్,టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జ్ రెడ్డి రామకృష్ణ, కో ఇన్ఛార్జ్ అబ్రహం పాలస్ ,నాయకులు గండికోట సీతారామరాజు, బిజెపి నాయకులు నడపన భాస్కరరావు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డిపై... జగ్గంపేట దళిత సంఘాల భగ్గు

**●సాక్షులను బెదిరిస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**




జగ్గంపేట (చైతన్యరథం): దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు వ్యవహారం మరోసారి తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను తీవ్రస్థాయిలో భయభ్రాంతులకు గురిచేయడాన్ని నిరసిస్తూ జగ్గంపేటలో దళిత సంఘాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కదం తొక్కారు. అంబేద్కర్ నగర్ నుండి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వచ్చి విగ్రహం ఎదురుగా ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు "జగన్ మోహన్ రెడ్డి దళిత ద్రోహి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దళితుడిని చంపిన హంతకులకు జగన్ అడుగడుగునా కొమ్ముకాస్తున్నారనిమండిపడ్డారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ జగంపేట మండల అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "గత ఐదేళ్లలో జగన్ మోహన్ రెడ్డి దళితుల రక్తం పీల్చుకు తాగాడు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం దళితులు కావాలి, కానీ మా ప్రాణాలు తీసిన హంతకులకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా కొట్టి చంపి, మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుతో జగన్ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. దళితుల పట్ల జగన్ రెడ్డికి ఉన్న కపట ప్రేమకు, ఆయన దళిత ద్రోహి అనడానికి ఇదే నిదర్శనం," అని మండిపడ్డారు.

"సాక్ష్యాలను తారుమారు చేయడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా వీరికి బుద్ధి రాలేదు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సాక్షులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున అడ్వాన్స్ ఇచ్చి మొత్తం 3 లక్షలు డబ్బు ఆశ చూపడం, తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపేస్తామని బెదిరించడం వారి అహంకారానికి నిదర్శనం. కూటమి ప్రభుత్వంలో సిట్ దర్యాప్తులో సుబ్రహ్మణ్యం శరీరంపై 31 గాయాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో పోలీసులతో కుమ్మక్కై సీసీటీవీ ఫుటేజీలు మాయం చేశారని వాస్తవాలు వెలుగులోకి రావడంతో వైసీపీ నేతల్లో వణుకు పుట్టింది. అందుకే సాక్షులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు" అని నేతలు ఆరోపించారు. అనంతబాబును అతను భార్యను వెంటనే అరెస్టు చేసి రిమాండ్కు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల కిషోర్, కందరాడ చంద్ర రావు, బత్తుల స్వామి, తుమ్మల సన్నీ, బంటు బుచ్చిబాబు, కొప్పుల భాగ్యరాజు, సింగర్ల నూకరాజు, వారా వినయ్, నూతాటి జయబాబు, గాలి వెంకటరమణ, బాలరాజు, అధిక సంఖ్యలో దళిత నాయకులు పాల్గొన్నారు.

# అనపర్తి టీడీపీలో పలువురి చేరిక



అనపర్తి (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పార్లమెంటరీ పరిధిలోని అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం కుతుకులూరులో పలువురు టీడీపీలో చేరారు. ఫోకస్ బూత్స్-45, 47, 48, 49, 50 నుంచి వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షుడితో పాటు 30 మంది కార్యకర్తలు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.

# తునిలో భగీరథ జయంతి వేడుకులు



తుని (చైతన్యరథం): మహర్షి భగీరథ జయంతి వేడుకలు తునిలో ఘనంగా జరిగాయి. తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన భగీరథ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, నగర కార్పోరేషన్ డైరెక్టర్ ములికి సూరిబాబులతో కలిసి భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ మహర్షి భగిరథ మహాజ్ఞాని అని, సహనానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. భగీరథుని కఠోర శ్రమ, దీక్ష మరువలేమన్నారు. భగీరథుని పట్టుదల దీక్ష నేటి తరానికి తెలియజేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం భగీరథుని జయంతిని అధికారికంగా జరపడం శుభ పరిణామమన్నారు.

# ఉజ్వల యోజన పథకం కింద 55 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**•ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): మండలం ఐతవరం సొసైటీ నందు గురువారం నాడు ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద 55 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావుతో కలిసి లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా ఉజ్వల పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఇళ్లలో మంటల పొగ కారణంగా మహిళలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఈ పథకం లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో త్వరలో మరో ఏబీసీ సెంటర్

**•ప్రతి రోజూ 50 కుక్కలకు సంతానోత్పత్తి నిరోధక వ్యాక్సిన్**

**•కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

**•ఏబీసీ సెంటర్‌ను పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు నగరంలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక పొన్నూరు రోడ్డులోని ఏబీసీ (యానిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్ ను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు ఈ సందర్భంగా కుక్కలకు వ్యాక్సినేషన్ ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ 50 కుక్కలకు వ్యాక్సిలేషన్ అందిస్తున్నారని, ఈ ప్రక్రియ సమర్థవంతంగా కొనసాగుతుందని తెలిపారు. వ్యాక్సినేషన్ పూర్తయ్యాక ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడ వదిలేస్తున్నారని చెప్పారు, గుంటూరు నగరంలో మరో ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిచ్చి కుక్కలుగానీ, ఏదైనా ప్రమాదకరమైన కుక్కలుగానీ కనిపిస్తే వెంటనే కార్పొరేషన్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మా కార్యాలయంలోనూ సంప్రదించవచ్చని చెప్పారు. వేసవి సెలవులు ఇచ్చిన నేపథ్యంలో పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో పిల్లలను బయటికి పంపించవద్దన్నారు. మారుమూల శివారు ప్రాంతాల్లో నివసించేవారు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కుక్కల నియంత్రణ విషయంలో నగరపాలక సంస్థ అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు.

# మహిళ హక్కులను విపక్షాలు కాలరాయలేవు



విజయవాడ (చైతన్యరథం): కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇటీవల మహిళా బిల్లును అడ్డుకున్నాయని, కానీ.. మహిళా హక్కులను అవి కాలరాయలేవని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ విపక్షాలు ఇటీవల పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడాన్ని ఖండించారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో ప్రధాని మోదీ హయాంలోనే మరోసారి బిల్లును ప్రవేశపెట్టి మహిళలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. "2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే సదుద్దేశంతో ఇటీవల బిల్లు ప్రవేశపెట్టాం. కానీ.. పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యతిరేకించాయి. ఈ పార్టీల నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పేలా.. ముఖ్యంగా మహిళా లోకానికి తెలిసేలా దేశవ్యాప్తంగా జన ఆక్రోశ ర్యాలీలు, సభలు నిర్వహించనున్నాం. మహిళా రిజర్వేషన్ విషయంలో ఎన్డీయే కూటమికి చిత్తశుద్ధి ఉంది" అని తెలిపారు.

# హత్యా రాజకీయాలకు కేరాఫ్ వైసీపీ

**• కడప పెద దస్తగిరి హత్య వెనుక వైసీపీ నాయకుల హస్తం : కృష్ణా జిల్లా టీడీపీ నేతల వెల్లడి**

మచిలీపట్నం (చైతన్యరథం): వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలను విడిచిపెట్టడం లేదని, హత్యా రాజకీయాలను ప్రోత్సాహిస్తూ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని, జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలకు బీసీలు అన్యాయంగా బలైపోతున్నారని ఏపీఎస్ఆర్టీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మచిలీపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలను ప్రోత్సాహిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కడపలో పెద దస్తగిరి హత్య కేసులో వైసీపీ నాయకుల వైఖరి అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్న సమయంలో, వైసీపీ నాయకులు మాత్రం దీనిని కూడా రాజకీయ కోణంలో మలచడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో అలవాటు చేసుకున్న బెదిరింపు రాజకీయాలను ఇప్పటికీ కొనసాగించడం దురదృష్టకరమన్నారు. తాము చేసిన తప్పులకు ఇప్పుడు చట్టపరమైన చర్యలు ఎదురైతే దానిని కక్షసాధింపు చర్యలుగా చిత్రీకరించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.

**తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ...** పెద దస్తగిరి హత్య సాధారణ ఘటన కాదని, రాష్ట్రంలో వైసీపీ నాయకులు ఇంకా రాజకీయ కక్షసాధింపులనే నమ్ముకుని ముందుకు సాగుతున్నారనే దానికి ఇది నిదర్శనమన్నారు. ఒక వ్యక్తి ప్రాణం పోయిన తర్వాత కూడా అసలు నిజాలు బయటకు రాకుండా వాస్తవాలను మసకబార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమని, కానీ హత్యా రాజకీయాలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. ప్రజలలో భయాందోళనలు సృష్టించి రాజకీయ లాభం పొందాలని చూసే సంస్కృతిని ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు.

**తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ...** దస్తగిరి హత్య కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపించి అసలు నిందితులను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**•గుంటూరులో విలియం షేక్స్పియర్ జయంతి వేడుకలు**



గుంటూరు (చైతన్యరథం): ప్రముఖ సాహితీవేత్త విలియం షేక్స్పియర్ జయంతి సందర్భంగా పుత్తూరులో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... షేక్స్పియర్ కేవలం ఇంగ్లీష్ భాషకు పరిమితమైన రచయిత కాదని, ఆయన రచనల్లో సమాజం, వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, మానవ మనస్తత్వం యొక్క విభిన్న కోణాలు ప్రతిబింబిస్తాయని, ఆయన రచనలు ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి పాత్రలో మనిషి స్వభావాన్ని అద్భుతంగా చిత్రీకరించిన గొప్ప నాటక కర్తగా షేక్స్పియర్ నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. "ప్రపంచం ఒక వేదిక, అందులో మనుషులు నటులే" అనే ఆయన భావనలో ఉన్న లోతైన ఆధ్యాత్మికతను, విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. నేటి యువతలో చాలా మంది ఇంజనీరింగ్, వైద్య రంగాలవైపు మాత్రమే మొగ్గు చూపుతున్నారని, సాహిత్యాన్ని తక్కువగా చూడటం సమాజానికి నష్టకరమని పేర్కొన్నారు. సాహిత్యం చదవడం అనేది కేవలం ఒక కోర్సు కాదని, అది ఒక జీవన విధానం అని, దీనికి ప్యాషన్‌తో పాటు లోతైన ఆలోచన అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ముందుకు సాగుతూ సమాజానికి సేవ చేయాలని, సాహిత్యం ద్వారా జీవితాన్ని అర్థం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

# జగన్ ఫ్యాక్షన్ రాజకీయానికి బడుగులే సమిధలు

**• వైసీపీ అధికార దాహానికి బలైపోతున్న అణగారిన వర్గాల బిడ్డలు**

**•పెద్ద దస్తగిరి భార్యకు సమాధానం చెప్పే ధైర్యం లేకే ముఖం చాటేసిన జగన్ : మండిపడ్డ ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ**



గుంటూరు (చైతన్యరథం): పది మంది బతుకు కోరేవాడు నాయకుడు... తాను నాయకుడిగా ఎదగడం కోసం పది మందిని సమిధలు చేసే వాడు స్వార్థపరుడు... సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ ఉత్తమ నాయకులను, కార్యకర్తలను తయారు చేస్తుంటే వైసీపీ హంతకుల ఫ్యాక్టరీగా మారిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. జగన్ కు ఆది నుంచి శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందన్నారు. తండ్రి శవంతో కొద్దికాలం బాబాయ్ గొడ్డలిపోటుతో మరికొన్ని రోజులు శవ రాజకీయాలు చేశారన్నారు. దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తినపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న జగన్‌ది సైకోయిజమని మండిపడ్డారు. హత్యలు చేయడం సాక్షులను లోబరుచుకోవడం వినకుంటే వారి కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. చివరికి సహకరించిన పోలీసులను అధికారులను సైతం బెదిరించడానికి వెనుకాడడం లేదన్నారు. నేడు ఎమ్మెల్సీ అనంతబాబు కూడా అదే రీతిలో సాక్షులను బెదిరించాడన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని హంతకులను రౌడీలను విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాక్షులు ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని వారికి పోలీసులు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. వైసీపీ నాయకులు రప్పా రప్పా అంటూ హత్యలకు దౌర్జన్యాలకు పాల్పడడం క్షమించరాని నేరమని మోహనకృష్ణ మండిపడ్డారు. జగన్‌రెడ్డి అధికార దాహానికి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు బలైపోతున్నారన్నారు. పెద్దదస్తగిరి డ్రైవర్ సుబ్రహ్మణ్యం అమర్నాథ్ గౌడ్ సింగయ్య లాంటి వారందరూ అణగారిన వర్గాలకు చెందిన వారే వైసీపీ అకృత్యాలకు బలైపోయారన్నారు. పెద్ద దస్తగిరి కుటుంబాన్ని కడపలో పర్యటిస్తున్న జగన్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదని మోహనకృష్ణ ప్రశ్నించారు. శవ రాజకీయాలు జగన్‌కు అలవాటేనని కాని బీసీ సామాజిక వర్గానికి చెందిన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని మాత్రం ఓదార్చలేదని అన్నారు. పెద్ద దస్తగిరి భార్యకు సమాధానం చెప్పే ధైర్యం లేకే జగన్ ముఖం చాటేశారని మండిపడ్డారు. జగన్ అనే విషనాగు పడగ నీడలో ఉన్మాదమనే విషయాన్ని వైసీపీ కార్యకర్తలు త్వరగా గుర్తించాలని, లేందటే పెద్ద దస్తగిరికి పట్టించిన గతే వారికి పట్టిస్తారని మన్నవమోహనకృష్ణ హెచ్చరించారు.

# పల్లెపల్లెకూ ఆధ్యాత్మిక శోభ

## మంత్రి ఆనం నాయకత్వంలో దేవాదాయ శాఖకు కొత్త రూపు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడి



సర్వేపల్లి (చైతన్యరథం): తోటపల్లిగూడూరు మండలం తోటపల్లిలో శ్రీ కోదండరామస్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. చలమయ్య, కృష్ణయ్యల తాత వందేళ్ల క్రితమే ఆలయ నిర్మాణం చేశారన్నారు. ఆ కుటుంబసభ్యులే ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఇప్పుడు గ్రామస్తులు రూ.33 లక్షలు సమకూర్చుకోగా, సీజేఎఫ్ కింద రూ.66 లక్షలు మంజూరు చేయించామని వెల్లడించారు. రూ.1 కోటితో అద్భుతమైన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దేవస్థానాల నిర్మాణాల విషయంలో రాజీలేకుండా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా నూతన ఆలయాల నిర్మాణానికి ఇచ్చే నిధులను భారీగా పెంచారని తెలిపారు. 5 నుంచి 7 సెంట్ల స్థలం ఉంటే రూ.20 లక్షలు, 9 నుంచి 12 సెంట్ల వరకు రూ.30 లక్షలు, 15 సెంట్లపైన ఉంటే రూ.40 లక్షలు మంజూరు చేస్తున్నారని వివరించారు. రెండేళ్లలో 5 వేల ఆలయాల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కామన్ గుడ్ ఫడ్ కింద కూడా భారీగా నిధులు ఇస్తోందన్నారు. భక్తులు రూపాయి ఇస్తే, దేవాదాయ శాఖ రెండు రూపాయలు కలిపి నిధులు ఇస్తోందన్నారు. ప్రతి దేవాలయంలో దూపదీప నైవేద్యాలు, కైంకర్యాలకు నెలకు రూ.10 వేలు అందిస్తున్నారుఆనం రామనారాయణ రెడ్డి సారధ్యంలో దేవాదాయ శాఖలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. శ్రీ కోదండరాముడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. పత్యేకంగా గిరిజనులపై ఎక్కువగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

# టమోటా రైతుకు ఉపశమనం



మదనపల్లి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా మదనపల్లె వ్యవసాయ మార్కెట్లో గురువారం టమాటా ధరలు పెరిగాయి. అత్యల్పంగా కిలో రూ.20 నుంచి నాణ్యమైన టమాటా ధర రూ.38 వరకు పలికింది. గత వారం వరకు కిలో రూ 25కి మించి పలకలేదు. ఉష్ణోగ్రతల తీవ్రత కారణంగా బయట ప్రాంతాల్లో టమాటా దిగుబడి తగ్గింది. ప్రస్తుతం బయట మార్కెట్లో డిమాండ్ పెరుగుతుండటంతో మదనపల్లె మార్కెట్కు డిమాండ్ పెరుగుతోంది. ఈ మేరకు మదనపల్లె మార్కెట్లో గురువారం రైతులు 230 టన్నుల టమాటాను తీసుకొచ్చారు.

ఏ గ్రేడ్ టమాటా కిలో రూ.30 నుంచి రూ.38 వరకు, బి గ్రేడ్ కిలో రూ.20 నుంచి రూ.29 వరకు పలికాయి. సగటున రైతుల నుంచి కిలో రూ.26 నుంచి రూ.35 కు వ్యాపారస్థులు కొనుగోలు చేసి బయట నగరాలకు ఎగుమతి చేస్తున్నారు.

# కోవూరు మోడల్ ప్రైమరీ స్కూల్లో ఆకస్మిక తనిఖీ

## సమస్యలపై ఆరా తీసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): విద్యా వ్యవస్థ బలోపేతం, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కోవూరు పట్టణంలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను, పరిసరాలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల భవన స్లాబ్ దెబ్బతిన్న విషయాన్ని, సరైన వంట గది లేని ఇబ్బందులను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. శిథిలావస్థకు చేరి ఉన్న స్లాబ్‌కు తక్షణమే మరమ్మత్తులు చేయిస్తామని ప్రకటించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండేందుకు వీలుగా ఆధునిక వసతులతో కూడిన కిచెన్ షెడ్ నిర్మిస్తామని తెలిపారు.వేసవి సెలవుల అనంతరం పాఠశాల పునః ప్రారంభం అయ్యేలోపు పనులన్నీ పూర్తి చేసి మౌలిక సదుపాయాల సమస్య పరిష్కరిస్తానన్నారు. పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి తక్షణ స్పందన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాలో స్థానిక టీడీపీ ముఖ్య నాయకులతో పాటు మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కె భారతి తదితరులు పాల్గొన్నారు.



సూళ్ళూరుపేట యోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గౌరవ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఉదయం పాల్చూరు సమీపంలో సంగం డెయిరీ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మనవాలి రోడ్డు వద్ద ఎనర్జీ బయో ఫ్యూయల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# రెండో పంట కూడా సాగుబడి.. నీటి పొదుపు తప్పనిసరి!

## అక్రమ చేపల చెరువులపై కఠిన తీసుకోండి, ఐఏబీ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచన



కోవూరు (చైతన్యరథం): 1973లో 3.45టీఎంసీల సామర్థ్యం ఉన్న కనిగిరి రిజర్వాయర్ గత 50 ఏళ్లలో పూడిక కారణంగా కారణంగా నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయిందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో జరిగిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయర్ పునరుద్ధరణకు 48 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి చంద్రబాబు నాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రెండో పంటకు కూడా నీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. అయితే వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న సూపర్ ఎల్నినో ప్రభావం వల్ల ఈ ఏడాది తీవ్రమైన ఎండలు ఉండే అవకాశం ఉన్నందున అధికారులు సాగునీటి సంఘ నాయకులు రైతు సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేసి నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కనిగిరి రిజర్వాయర్ నుండి రామతీర్థం వరకు ఉన్న 1 లక్ష10 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సక్రమంగా అందాలంటే లస్కర్ల పాత్ర కీలకమని ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న వారికి పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ మరియు ఇరిగేషన్ ఉన్నతాధికారులను కోరారు. సంగం బ్యారేజ్ ఆధునీకరణ నేపథ్యంలో కనిగిరి మెయిన్ కెనాల్ ద్వారా రిజర్వాయర్‌కు ధామాషా ప్రకారం నీటి కేటాయింపులు జరగాలని డిమాండ్ చేశారు.మరోవైపు, సాగునీటి కాలువల వెంబడి అక్రమంగా చేపల చెరువులు ఏర్పాటు చేసి, కలుషిత నీటిని కాలువల్లోకి వదలడంపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల సాగునీటి నాణ్యత దెబ్బతింటోందని ఇటువంటి అక్రమ చర్యలపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో నీటి పన్ను వసూళ్లపై రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని ఆమె అసహనం వ్యక్తం చేశారు. దాదాపు 38 కోట్ల బకాయిలు ఉండగా కేవలం 2 కోట్ల 88 వేల రూపాయలు మాత్రమే వసూలయ్యాయని నీటి పన్ను వసూళ్లను వేగవంతం చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటు ఇరిగేషన్ అధికారులు, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వెల్లడి**




ప్రొద్దుటూరు (చైతన్యరథం): ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి త్వరలోనే ప్రభుత్వం ఆ ప్రక్రియను పూర్తి చేసి అర్హులకు న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య, మాజీ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, సిద్దయ్య, జనసేన మంచి శివకుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, గోకుల్ నగర్ శంకర్ రెడ్డి, వివేకానంద కాలనీ శివ, పల్లేటి రాముడు పాల్గొన్నారు.



# ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సుడిగాలి పర్యటన

**ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులతో గ్రీవెన్స్ నిర్వహించిన పూల నాగరాజు**

కడప (చైతన్యరథం): జిల్లా పర్యటనలో భాగంగా కడప ఆర్టీసీ ఆసుపత్రిని ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు పరిశీలించారు. ఆర్టీసీ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందితో చర్చించారు. ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ఐసియు, ల్యాబ్, ఫార్మసీ, వార్డులను పరిశీలించారు. రోగులు, వారి అటెండర్లను సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆస్పత్రిలో సదుపాయాలు ఉండాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి సామాగ్రి అవసరమైన వాటిని తన దృష్టికి తేవాలని పూల నాగరాజు సూచించారు. అనంతరం ఆర్టీసీ రీజనల్ క్యాంప్ కార్యాలయం నందు ఉద్యోగులు కార్మికులతో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు, కార్మికులు పలు సమస్యలను రీజనల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రాధాన్యతలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని పూల నాగరాజు హామీ ఇచ్చారు.

**పల్లె వెలుగు బస్సులో ప్రయాణం**

పల్లె వెలుగు బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యానికి గురయ్యేలా చేశారు కడప ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ పూల నాగరాజు గారు. కడప పర్యటనలో భాగంగా ఉదయం ఏడు గంటలకే కడప నుంచి మైదుకూరు వరకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో పూల నాగరాజు గారు ప్రయాణించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం అమలు పనితీరుపై బస్సులోని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. మైదుకూరులోని ఆర్టీసీ బస్టాండ్, డిపో, గ్యారేజ్, మేనేజర్ కార్యాలయాలను పరిశీలించారు. మైదుకూరు బస్టాండ్ నందు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్యారేజ్ నందు కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార సూచనలను తెలియజేశారు.



# టీడీపీలోకి వెయ్యి వైసీపీ కుటుంబాలు

**కండువా కప్పి చేర్చుకున్న ఎమ్మెల్యే పల్లె సిందూర, కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి**



పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమక్షంలో, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తచెరువులో భారీ ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నుంచి సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వైసీపీ నుంచి తెదేపాలోకి వచ్చిన వారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ సిద్ధాంతాలు నచ్చి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నమని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు.

# ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

**పాల్గొన్న రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ**



సోమందేపల్లి (చైతన్యరథం): శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని భగీరథ సర్కిల్లో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, సగర ఉప్పర సోదరులు మధ్య భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగీరథ మహర్షికి గజమాల వేసి"జై భగీరథ జై జై భగీరథ","ఉప్పరుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేసి బాణాసంచా కాలుస్తూ కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కర్నూల్ పట్టణంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ ఆధ్వర్యములో జరిగే రాష్ట్ర స్థాయి భగీరథ మహర్షి జయంతి వేడుకలకు 15 వాహనాలలో 100 మంది తరలి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ యు జి వెంకటేష్, బెంగళూరు పారిశ్రామిక సి.యన్.రాము, సింగిల్ విండ్ ప్రెసిడెంట్ పూల వెంకటేష్, ఉప్పర బాబయ్యా,శంకర, కబాబ్ అంజి,రంగేపల్లి యర్రప్ప, శ్రీనివాసులు, శంకర, మేకలపల్లి మహేష్, పరిగి ఆదినారాయణప్ప, బ్రాహ్మణపల్లి నిర్మల,సురేష్, మాగేచెరువు తిమ్మయ్య, సోమందేపల్లి,పరిగి,రోద్దశీ మండలాల వారు జయంతి అనంతరం కర్నూల్ కి తరలి వెళ్ళిని వారిలో ఉన్నారు.

# మండుతున్న ఎండలతో తగ్గుతున్న తుంగభద్ర నీటిమట్టం



కర్నూలు (చైతన్యరథం): తుంగభద్ర జలాశయంలో నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఎండల తీవ్రత ఒక కారణమైతే, జలాశయం భద్రత దృష్ట్యా చేపట్టిన క్రస్ట్‌గేట్ల ఆధునికీకరణ పనులు నీటి నిలువలపై ప్రభావం చూపుతున్నాయి. 2024,లో 19వ గేటు కొట్టుకుని పోయిన తరువాత డ్యామ్ భద్రతను దృష్టిలో ఉంచుకుని మొత్తం 33 గేట్లు మార్చాలని ఇరు ప్రభుత్వాలు నిర్ణయించిన సంగతి తెలిసిందే.. ఈ మరమ్మతుల పనులు కారణంగానే గత సీజన్‌లో జలాశయం పూర్తి సామర్థ్యం 105 టీఎంసీలు ఉన్నప్పటికీ భద్రతా కారణాల రీత్యా నీటి నిలువ సుమారు 80 టీఎంసీలకే పరిమితం చేయాల్సి వచ్చింది. ఈ పరిమిత నిలువ విధానం ప్రస్తుతం వేసవిలో నీటి లభ్యతపై ప్రభావం చూపుతోంది. సాధారణంగా పూర్తిస్థాయిలో నీరు నిలువ ఉంటే వేసవి చివరి వరకు నిశ్చితంగా ఉండే పరిస్థితి ఉండేది. కానీ, గేట్లు ఏర్పాటు పనులు జరుగుతుండడంతో నీటిని గరిష్ట స్థాయి వరకు నిలువ చేయలేక పోయారు. ఏప్రిల్ 18, 2026 నాటికి అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం జలాశయం గరిష్ట నీటిమట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1592.06 అడుగుల వద్ద నీరు ఉంది. డ్యామ్ మొత్తం నీటి నిలువ 105.788 టీఎంసీలు కాగా ఇపుడు 12.836 టిఎంసిల నీరు నిలువ ఉంది. ఇది గత ఏడాది ఇదే రోజున కేవలం 7.030 టీఎంసిలు మాత్రమే ఉండగా, గత పదేళ్ళ సగటు 5.313 టీఎంసీలుగా ఉంది. అంటే ఈ ఏడాది నీటి పరిస్థితి గత పదేళ్ల సగటు కంటే రెట్టింపు స్థాయిలో ఉండడం గమనార్హం.. ప్రస్తుతానికి వచ్చే ప్రవాహం సున్నాగా నమోదయినప్పటికీ రాయచూరు, బళ్ళారి, కొప్పళ, విజయనగర జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల తాగునీటి అవసరాల దృష్ట్యా కాలువల ద్వారా 4,254 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అయితే మే చివరి నాటికి కొత్తగేట్లు ఏర్పాటు ప్రక్రియ దాదాపు పూర్తికావచ్చని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. అప్పటి వరకు ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారా మాత్రమే తాగునీటి ఎద్దడిని అధిగమించగలమని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# కోమటి జయరాంకు ఆత్మీయ స్వాగతం





ఉత్తర అమెరికాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కోమటి జయరాం బాధ్యతల స్వీకారం అనంతరం తొలిసారిగా వాషింగ్టన్ డీసీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రవాసాంధ్రులు ఆత్మీయ స్వాగతం పలికారు.

# పీ-4 స్ఫూర్తితో రాజా సేవలు

## హనుమాన్ జంక్షన్, పరిసర గ్రామాల ప్రజలకు తాగునీటి ట్యాంకరు, రైతులకు పరికరాల పంపిణీ

**హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం):** గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి, చిన్న రైతులకు సహాయం చేసేందుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కోశాధికారి, ప్రముఖ ఎన్ఆర్ఐ రాజా కసుకుర్తి ముందుకొచ్చారు. వేసవి కాలంలో తాగునీటి కొరతతో ఇబ్బందిపడుతున్న హనుమాన్ జంక్షన్, వీరావల్లి, పరిసర గ్రామాల ప్రజలకు సుమారు రూ.4లక్షలు విలువైన తాగునీటి ట్యాంకరు అందజేశారు. చిన్న రైతులకు ఉపయుక్తంగా రూ.75 వేల విలువైన వీడ్ వాకర్ (వ్యవసాయ పరికరం) విరాళంగా అందించారు. తాగునీటి ట్యాంకరు, వాటర్ డిస్పెన్సర్‌లను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, కృష్ణా జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు కలిసి ప్రారంభించారు. 'పీ-4' స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ట్యాంకరు ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ మాజీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడం సామాజిక బాధ్యతగా భావించి రాజా కసుకుర్తి చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విదేశాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న రాజా కసుకుర్తి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇతర నాయకులు కూడా మాట్లాడుతూ రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను అందించడం వల్ల వారి పనులు సులభమవుతాయని, ఈ కార్యక్రమం వారికి ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కలపాల శ్రీధర్, గుండపనేని ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ పిల్లా అనిత, రామారావు,





అమృతవల్లి సూర్యనారాయణ, లంక అజయ్, మండాది రవీంద్ర, ఇతర గ్రామ పెద్దలు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని రాజా కసుకుర్తి సందేశం పంపారు. గ్రామాల అభివృద్ధికి రాజా ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తున్నారని స్థానిక ప్రముఖుడు కలపాల శ్రీధర్ అన్నారు. గ్రామీణాభివృద్ధి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. రాజా కసుకుర్తి సేవలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.



# శివకుమార్ ఇక లేరు

## బహ్రెయిన్‌లో ఆకస్మిక మృతి

## నివాళులర్పించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్టీ, ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు



**బహ్రెయిన్:** బహ్రెయిన్‌లోని తెలుగు సమాజానికి సేవలందిస్తూ అందరి గుండెల్లో స్థానం సంపాదించిన సేవామూర్తి డీవీ శివకుమార్ (డొర్ల శివకుమార్) ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో తెలుగు సమాజం ఒక పెద్ద దిక్కు కోల్పోయింది.

1988లో బహ్రెయిన్‌లో అడుగుపెట్టిన శివకుమార్ దాదాపు నాలుగు దశాబ్దాలుగా అక్కడి తెలుగు ప్రజల సంక్షేమానికి కృషి చేశారు. బహ్రెయిన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూనే ఖాళీ సమయాన్ని సమాజ సేవకే అంకితం చేశారు. రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహించి అనేక మందికి ప్రాణదానం చేశారు. కష్టాల్లో ఉన్నవారికి భరోసాగా నిలిచారు. ఏపీఎన్ఆర్టీ స్థాపించినప్పటి నుంచీ బహ్రెయిన్‌లో ఎన్నో రకాలుగా ఇబ్బందులుపడుతున్న తెలుగు వారెందరికో సేవలందించారు. బహ్రెయిన్‌లో ఉంటున్న ప్రవాసాంధ్రుల సమస్య తీరే వరకు విశ్రమించేవారు కాదు. వారిని మాతృదేశానికి పంపడం వరకు దగ్గరుండి చూసుకునేవారు. వీరి సేవలు ద్వారా ఏపీ ఎన్నార్టీ బహ్రెయిన్‌కు సంబంధించిన 2019లో ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఎన్నారై టీడీపీకి తన వంతు సహకారం అందించారు. తెలుగుదేశం పార్టీ ఆఫీసులో బహ్రెయిన్‌కు సంబంధించిన సమస్యలను తన టీమ్ మెంబర్ల సహకారం తీసుకుని తానే ముందుండి వీలైనంత త్వరగా పరిష్కరించేవారు. ప్రత్యేకంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి శివకుమార్ చూపిన చొరవ ప్రశంసనీయం. వేధింపులకు గురైన వారికి అండగా నిలబడి వారికి సహాయం చేయడంలో ముందుండేవారు. తెలుగు కళా సమితిలో నాలుగుసార్లు కార్యవర్గ సభ్యుడిగా, మూడు పర్యాయాలు ఉపాధ్యక్షుడిగా సేవలందించి సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేశారు.

'ఈజీ ఎగ్జిట్' పథకం సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎందరో తెలుగువారిని స్వదేశానికి సురక్షితంగా పంపడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అనారోగ్యంతో బాధపడు తున్న వారికి సహాయం అందించడం నుంచి, మరణించిన వారి మృతదేహాలను స్వగ్రామాలకు పంపించే వరకు ప్రతి పనినీ బాధ్యతగా భావించి నిర్వర్తించారు.

శివకుమార్ తెలుగు సమాజం గుండెల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారని ఏపీ ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్ఆర్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారుడు రవి వేమూరి, ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ కో-ఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ సంతాప సందేశాల్లో పేర్కొన్నారు. శివకుమార్ మరణంపై బహ్రెయిన్ తెలుగు సమాజం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు రఘునాథబాబు, హరిబాబు ఇతర సభ్యులు, మిత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సొంతూరిపై మమకారం

## చెన్నూరులో రూ.60 లక్షలతో భజన మందిరం నిర్మాణానికి శ్రీకారం

## భూమి పూజ చేసిన ప్రవాసాంధ్ర ప్రముఖుడు సీవీ సుబ్బారావు

**చెన్నూరు (చైతన్యరథం):** కృష్ణా జిల్లా పెడన మండలం చెన్నూరు ఆధ్యాత్మికకు వేదికగా మారుతోంది. గ్రామంలోని పురాతన శ్రీకోదండరామ దేవాలయానికి అనుబంధంగా భజన మందిరం నిర్మాణానికి శ్రీ కోదండరామ ట్రస్టు ముందుకొచ్చింది. ట్రస్టు తరఫున ప్రవాసాంధ్ర ప్రముఖుడు, తెలుగు టైమ్స్ అధినేత చెన్నూరి వేంకట సుబ్బారావు దంపతులు గురువారం భూమి పూజ చేశారు.

పెడన మండలంలో అతి పెద్ద ఆయకట్టు గ్రామమైన చెన్నూరులో శ్రీకోదండరామాలయం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. గతంలో స్వర్గీయ చెన్నూరి వెంకట సుబ్బారావు, స్వర్గీయ పుప్పాల లక్ష్మయ్య కుటుంబాలు ఈ ఆలయాన్ని పునరుద్ధరించాయి. అప్పటి నుంచీ నిత్య పూజలు, పండుగలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామస్తుల కోరిక మేరకు ఒక ప్రత్యేక భజన మందిరం నిర్మించాలని ట్రస్టు నిర్ణయించింది. అన్ని గ్రామాలకూ అందుబాటులో రూ.60 లక్షలతో కల్యాణ మండపం నిర్మించతలపెట్టారు. ఈ భవనం కేవలం భజనలకే కాకుండా



శుభకార్యాలకూ ఉపయోగపడనుంది. చెన్నూరుతో పాటు చుట్టుపక్కల ఉన్న ఉర్వి, చెవురు, కమలాపురం, కొప్పల్లె, వడవల్లి, ముచ్చర్ల, దేవరం వంటి చిన్న గ్రామాల ప్రజలకు ఇది సౌకర్యవంతంగా ఉంటుందని ట్రస్టు అధ్యక్షుడు చెన్నూరి వేంకట సుబ్బారావు తెలిపారు.

ఆలయానికి సమీపంలో 34 సెంట్ల స్థలంలో భవనం నిర్మిస్తారు. 100 మందికి పైగా కూర్చునే సదుపాయంతో పాటు భోజనశాల ఉంటుంది. ఆలయ పూజారి, మందిర మేనేజరు నివాసం ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

సేవా దృక్పథం: శ్రీకోదండరామ ట్రస్టు, హైదరాబాద్‌కు చెందిన చెన్నూరి చారిటబుల్ ట్రస్టు ఈ ప్రాజెక్టును సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కుటుంబ సభ్యులు, స్నేహితుల విరాళాలతో ఇప్పటికే స్థలం కొనుగోలు, చదును పనులు పూర్తయ్యాయని వెంకట బాలకృష్ణ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఇలాంటి నిర్మాణాల అవసరం ఎంతో ఉందని, దాతలు ముందుకు వచ్చి ఈ పుణ్యకార్యానికి తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ మందిరం వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని వివరాలకు సీవీ సుబ్బారావును +91 9849599625 నెంబరులో సంప్రదించవచ్చు.

చైతన్యరథం

# గెలుపు సాధిస్తాం.. బెంగాలీ స్వీట్లు పంచుతాం!

**ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధీమా**



పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. "గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాలుడీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాలుడీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలింది" అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఇదిలా ఉండగా, బెంగాల్లో మొదటి విడత ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు కావాలని మోదీ ఓటర్లకు పిలుపునిచ్చారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు.

# గెలవగానే వలసదారులను తరిమేస్తాం

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి**



పశ్చిమ బెంగాల్లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్ లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్ ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. "మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారు" అని ఆరోపించారు. "ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో) కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి, ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోంది" అని అన్నారు. మరోవైపు, బెంగాల్లో లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే.

# ఉరకలేస్తున్న యువరక్తం

**హోరాహోరీగా ఎన్నికల పోరు**

అసెంబ్లీ ఎన్నికల పోరు హోరాహోరీగా నడుస్తోంది. మహామహులు బరిలోకి వచ్చి గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వారి మధ్య కొత్తతరం కుర్రాళ్లు అనూహ్యంగా పోటీలోకి వచ్చారు. సమాజంలో కొత్త మార్పులు తీసుకొద్దామని, మంచి పాలన అందించాలనే తపనతో వచ్చామంటున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థుల్లో అతి తక్కువ వయసు.. 25ఏళ్లు. ఈ వయసువారు 29 మంది ఉన్నారు. వారంతా రాజకీయ అరంగేట్రం చేస్తున్నవారే. ఇందులో 9 మంది యువతులున్నారు. 25 ఏళ్లలోపు వారిలో ఎన్టీకే నుంచే అధికంగా 9 మంది ఉన్నారు. మొత్తానికి శాసనసభ బరిలో 40ఏళ్లలోపు ఉన్న అభ్యర్థులు ఏకంగా 35.68 శాతం మంది ఉన్నారు. 3వ వంతుకన్నా ఎక్కువ. రాజకీయాల్లో త్వరగా వచ్చిన అవకాశంతో వారంతా ఉత్సాహంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు..చెంగల్పట్టు జిల్లా పల్లావరంలో బీఎస్పీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న ఎస్.భారతి వయసు 25ఏళ్లు.



ఎల్ఎల్బీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. పుదుకోట్టై జిల్లా అరంతాంగిలో తమిళగ వాఴ్వురిమై కట్చి అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువకుడు ఎం.నజీంఖాన్ బీఎస్సీ పూర్తిచేసి ప్రస్తుతం న్యాయవిద్య అభ్యసిస్తున్నారు. తమిళ సాహిత్యం లో ఎంఏ చేసిన ఆర్. మోహనదేవి ఎన్టీకే నుంచి బరిలో ఉన్నారు. భవానీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇది తన తొలి ఎన్నిక అని.. సమాజంలో మార్పు తెచ్చేందుకు కృషి చేస్తున్నానని చెబుతున్నారు. తూత్తుకుడి స్థానానికి ఎన్టీకే తరఫున పోటీ చేస్తున్న మరో యువకుడు జాకోబ్ దేవదాస్ అభిషేక్. మద్రాస్ విశ్వవిద్యాలయంలో బీఏ పొలిటికల్ సైన్స్ చదివి రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీలో చురుగ్గా ఉంటూ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డారు.



# చలువ పందిళ్లు.. పచ్చ తోరణాలతో ఓటర్లకు స్వాగతం

**స్వయంగా పాల్గొన్న ధర్మపురి కలెక్టరు సతీష్**

ధర్మపురి జిల్లాలోని పోలింగ్ బూత్లలో ఓటర్లను ఆకట్టుకునే విధంగా అరటి తోరణాలు, పందిళ్లు వేశారు. రోబోలు ఆహ్వానం పలికేలా ఏర్పాటు. చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అయిన సతీష్ అన్నసాగరం ప్రాథమిక పాఠశాలలోని కేంద్రంలో ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి ఓటు వేసేవారికి విత్తనాలతో కూడిన పెన్సిల్, పెన్, విత్తనాల బంతి అందజేస్తున్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 150 సమస్యాత్మకమైన కేంద్రాలలో అదనపు భద్రత ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# 12 ఓట్ల కోసం వంద మైళ్ల దూరం

**ఈవీఎంను తరలించిన అధికారులు**

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటును విలువైనదిగా పరిగణించే ఎన్నికల కమిషన్ అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేస్తోంది. అందులో భాగంగా ఒక ఈవీఎంను వంద కి.మీకుపైగా దూరంలో ఉన్న ప్రాంతానికి తరలించింది. కన్నియాకుమరి జిల్లాలో పద్మనాభపురం నియోజకవర్గానికి చెందిన అప్పర్ గోదైయారు ప్రాంతంలో ఉన్న జల విద్యుత్తు కేంద్రంలో పనిచేసే ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తుంటారు. అక్కడ 12 మంది ఓటర్లుంటారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా వారి కోసం ఎన్నికల అధికారులు 125 కి. మీ దూరం ప్రయాణించి ఈవీఎం తీసుకెళ్లారు. తిరువట్టారు తహసీల్దారు కార్యాలయం నుంచి బయల్దేరి తిరునెల్వేలి అంబాసముద్రం వైపుగా అటవీ ప్రాంతాలను దాటుకుని పోలింగ్ బూత్కు చేరుకున్నారు. దిండుక్కల్ జిల్లా పళని నియోజకవర్గంలోని కొడైకెనాల్ చుట్టూ పలు కొండ గ్రామాలు ఉన్నాయి. కొన్నింటికి సరైన రోడ్డు సౌకర్యం లేదు. అక్కడికి ఈవీఎంలు, వీవీప్యాట్లు, ఇతర పోలింగ్ సామగ్రిని గుర్రాలపై తరలించారు. గురువారం ఓటింగ్ ముగిసిన తర్వాత మళ్లీ ఆ ఈవీఎంలు, ఇతర సామగ్రిని పళనికి తీసుకురానున్నారు.



## తమిళనాడు, పశ్చిమ బెంగాల్లో రికార్డు స్థాయి పోలింగ్‌శాతం

తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదయింది. ఈ సాయంత్రం 5గంటల వరకు తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదు కాగా, పశ్చిమ బెంగాల్ (తొలి విడత ఎన్నికలు) లో 89.93శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. చెన్నైలో 81.34శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, బెంగాల్లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. ఇప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు. తమిళనాట మొత్తం 234 స్థానాలు, పశ్చిమ బెంగాల్లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఉదయం 7గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రారంభం కాగా.. ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటున్న ఉద్యోగులకు వేతన సెలవు ఇవ్వని కంపెనీలపై చర్యలు : ఎస్ఈసీ



శాసనసభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు, కార్మికులకు గురువారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయని సంస్థలపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ హెచ్చరించారు. సచివాలయంలో ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో 62 కౌంటింగ్ కేంద్రాలు, 4 కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి రూ.1,262 కోట్ల విలువైన నగదు, బహుమతులను స్వాధీనం చేసుకున్నట్లు, వాటిలో నగదు మాత్రం రూ.543 కోట్లు ఉన్నట్లు వెల్లడించారు. ఎన్నికల పరిశీలకులుగా 326 మంది, జనరల్ పరిశీలకులుగా 136 మంది, పోలీసు పరిశీలకులుగా 40 మంది, వ్యయ పరిశీలకులుగా 150 మంది నియమితులయ్యారని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులకు సంబంధించి 163 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు, 2,180 వెబ్సైట్ లింకులను స్తంభింపచేసినట్లు పేర్కొన్నారు. 249 మోడల్ పోలింగ్ కేంద్రాలు, పూర్తిస్థాయిలో మహిళలు నిర్వహించే 325 పింక్ కేంద్రాలు, దివ్యాంగులు నిర్వహించే 71 కేంద్రాలు, కొన్ని చోట్ల గ్రీన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సివిజిల్ ద్వారా 5,634 ఫిర్యాదులు, కాల్ సెంటర్ ద్వారా 74,270 ఫిర్యాదు అందగా వాటిని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు పలు సమాచారాలను పొందేందుకు 'ఓటరవళికాట్టి' వెబ్సైట్ను రూపొందించినట్లు వెల్లడించారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టామని, ఓటర్లకు అవసరమైన వసతులను పోలింగ్ బూత్లలో కల్పించామని తెలిపారు. పోలింగ్ బూత్ లోపలకు మొబైల్ ఫోన్లను తీసుకెళ్లకూడదని, వాటిని బయట ఉంచడానికి ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ద్వారా పోలింగ్ శాతం పెరగనుందా అనే ప్రశ్నకు స్పందిస్తూ, గతంకన్నా ఎక్కువ నమోదు కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూపన్, బ్యాంకు చెక్కు నమూనాలను అందించడంపై కేసు నమోదైందని తెలిపారు.

# పదండి పోదాం దేశానికి!

## అమెరికాను వీడాలనుకుంటున్న 40శాతం భారతీయులు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా హయాంలో అనుసరిస్తున్న విధానాలపై సర్వత్రా వ్యతిరేకత ఎదురవుతోంది. ముఖ్యంగా 'అమెరికా అమెరికన్లకు మాత్రమే' అన్న నినాదం వలసదారులను ఇబ్బంది పెడుతోంది. దీంతో చాలామంది విదేశీ సంతతి పౌరులు అగ్రరాజ్యాన్ని వీడేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అమెరికా నుంచి శాశ్వతంగా వెళ్లిపోవాలని ప్రతి పదిమంది ఇండియన్-అమెరికన్లలో నలుగురు ఆలోచిస్తున్నట్టు తాజాగా ఓ సర్వేలో వెల్లడైంది. అమెరికాలో జీవన విధానాలు, ట్రంప్ ప్రభుత్వ తీరుపై అంతర్జాతీయ సంస్థ కార్నెగీ ఎండోమెంట్ ఇటీవల సర్వే నిర్వహించింది. ఇందులో 40శాతం మంది ఇండియన్-అమెరికన్లు అగ్రరాజ్యాన్ని శాశ్వతంగా వీడేందుకు తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు తేటతెల్లమైంది. 'రాజకీయ అస్థిరతవల్లే తాము అమెరికానుంచి వెళ్లిపోవాలని అనుకుంటున్నట్టు వీరిలో 58శాతం మంది చెప్పినట్టు సర్వే తెలిపింది. రెండో దఫాలో ట్రంప్ పాలనపై తాము అసంతృప్తిగా ఉన్నామని 71శాతం ఇండియన్-అమెరికన్లు వెల్లడించారు. 2024-25నాటి గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం 54 లక్షలమందికి పైగా భారతీయులు అమెరికాలో నివసిస్తున్నారు. అగ్రరాజ్య మొత్తం జనాభాలో వీరు 1.5శాతానికి సమానం కావడం గమనార్హం.

### 25శాతం తగ్గిన హెచ్-1బీ వీసాలు..

ఇదిలా ఉండగా.. ట్రంప్ అధికారంలోకి రాగానే వలస విధానాలను కఠినతరం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆంక్షలతో సరిహద్దులో అక్రమ వలసల కంటే కూడా.. అమెరికాలోకి చట్టబద్ధ వలసలే భారీగా తగ్గాయట. ఈ మేరకు అగ్రరాజ్య మేధో సంస్థ క్యాటో ఇనిస్టిట్యూట్ సర్వే వెల్లడించింది. ముఖ్యంగా హెచ్-1బీ వీసాల జారీలో భారీ తగ్గుదల నమోదైనట్టు తెలిపింది.

"ట్రంప్ అధికారంలోకి రాకముందు నుంచే అక్రమ వలసలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ప్రభుత్వ పాలనలోనూ ఆ ట్రెండ్ కొనసాగింది. అయితే, దీనికి భిన్నంగా చట్టబద్ధ వలసలు గతంతో పోలిస్తే భారీగా తగ్గాయి. అత్యధికంగా హెచ్-1బీ వీసాలపైనే ఈ ప్రభావం ఎక్కువగా కన్పించింది. గత ఏడాదిలో ఈ వీసాల జారీ 25శాతం మేర తగ్గింది. ఇక, లక్ష డాలర్ల ఫీజు అమల్లోకి వచ్చిన తర్వాత హెచ్-1బీ వీసాల కోసం కంపెనీల నుంచి పిటిషన్లు ఏకంగా 87శాతం తగ్గాయి. అంటే ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాలు మరింతగా తగ్గొచ్చు" అని సర్వే అంచనా వేసింది. సోషల్ మీడియా వెట్టింగ్ తదితర ఆంక్షల కారణంగా విద్యార్థి వీసాలు కూడా 40శాతం మేర తగ్గినట్లు సర్వే వెల్లడించింది.

# అసలైన నరకం.. ట్రంప్

- భారత్, చైనాలు మానవాళికి మహోన్నత దేశాలు
- ట్రంప్ రీపోస్ట్‌కి కౌంటరిచ్చిన ఇరాన్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఇరాన్ గట్టి కౌంటర్ ఇచ్చింది. భారత్, చైనా సహా ఇతర దేశాలను నరకాలతో పోలుస్తూ అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సావేజ్ షేర్ చేసిన లేఖను ట్రంప్ రీపోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్ నాగరికతకు పుట్టినిల్లు అంటూ హైదరాబాద్‌లోని ఇరాన్ ఎంబసీ పోస్టు పెట్టింది. "ఆసియా దేశాలనుంచి మహిళలు తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి బిడ్డకు జన్మనిస్తారు. ఇక్కడున్న చట్టాలేమో ఆ బిడ్డకు వెంటనే అమెరికా సిటిజన్‌షిప్ ఇస్తాయి. ఆ తర్వాత వారు తమ కుటుంబ సభ్యులందరినీ చైనా, భారత్ లేదా మరేదైనా నరకంనుంచి ఇక్కడికి తీసుకొస్తారు" అంటూ జన్మతః పౌరసత్వంపై మైఖేల్ షేర్ చేసిన ఒక లేఖను ట్రంప్ రీపోస్టు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ఇరాన్ కౌంటర్ ఇస్తూ.. "భారత్, చైనాలు మహోన్నత నాగరికతలకు పుట్టినిళ్లు. ఇరాన్ నాగరికతను నాశనం చేస్తామని ఒక యుద్ధ నేరస్థుడైన అధ్యక్షుడు చెప్పడమే అసలైన నరకం" అని విమర్శించింది. ఇరాన్ నాగరికత మొత్తం అంతమైపోతుందని గతంలో ట్రంప్ హెచ్చరికలు చేసిన తెలిసిందే. ఆ బెదిరింపులను ఉద్దేశించే తాజా స్పందన వచ్చింది. భారత, చైనా నాగరికతలు ప్రపంచంలోనే పురాతన, సజీవ నాగరికతలు. 4వేల ఏళ్లనాటి చరిత్ర, సంస్కృతి ఈ దేశాల సొంతం. ఈజిప్ట, మెసొపొటేమియావంటి నాగరికతలు అంతమైనా భారత్,చైనా నాగరికతలు సింధు, హౌయాంగ్ హో నది (యల్లో రివర్) ఒడ్డున విస్తరించాయి. ఈ రెండూ వేర్వేరు భౌగోళిక పరిస్థితుల్లో విలసిల్లినా.. ఆసియా చరిత్రపై బలమైన ప్రభావాన్ని చూపించాయి. ఇప్పుడు ఈ రెండు దేశాలు బలమైన ఆర్థిక శక్తులుగా ఎదుగుతున్నాయి. అలాగే ఇరాన్ నాగరికత (పర్షియా) కూడా పురాతనమైనదే. అదే అమెరికా విషయానికొస్తే.. 1776లో ఏర్పడింది. అంటే దాని చరిత్ర పట్టుమని 250 ఏళ్లే.

### భారత్‌పట్ల ట్రంప్ అనుచిత వైఖరి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను ఉద్దేశించి మరోసారి అనుచిత వైఖరి ప్రదర్శించారు. భారత్, చైనా సహా ఇతర దేశాలను నరకాలతో పోలుస్తూ అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సావేజ్ షేర్ చేసిన లేఖను ట్రంప్ రీపోస్ట్ చేశారు. జన్మతః పౌరసత్వం అంశాన్ని ప్రస్తావిస్తూ మైఖెల్ జాత్యహంకార వ్యాఖ్యలుచేశారు. "ఆసియా దేశాల నుంచి మహిళలు తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి బిడ్డకు జన్మనిస్తారు. ఇక్కడ ఉన్న చట్టాలేమో ఆ బిడ్డకు వెంటనే అమెరికా సిటిజన్ షిప్ ఇస్తాయి. తర్వాత వారు తమ కుటుంబసభ్యులందరినీ చైనా, భారత్ లేదా మరేదైనా నరకం నుంచి ఇక్కడికి తీసుకొస్తారు" అంటూ అనుచితంగా ఆ లేఖలో రాసుకొచ్చారు. ఇలా అమెరికా పౌరసత్వం లేనివారికి జన్మించిన పిల్లలకు ఆటోమేటిక్గా సిటిజన్ షిప్ రావడాన్ని మైఖెల్ వ్యతిరేకించారు. ఈ అంశాన్ని కోర్టులకు వదిలేయకుండా ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని డిమాండ్ చేశారు. ఆ లేఖనే ట్రంప్ రీపోస్టు చేశారు.

# యుఎస్ నేవీ సెక్రటరీపై ట్రంప్ వేటు

పశ్చిమాసియాలో గత ఏడు వారాలుగా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో అమెరికా నావికాదళ కార్యదర్శి జాన్ ఫెలాన్‌ను పదవి నుంచి తప్పించారు. ఈమేరకు పెంటగాన్ ఓ ప్రకటన చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక సైనిక సర్వీసు నుంచి తొలగించిన మొదటి వ్యక్తి జాన్ ఫెలాన్. యూఎస్ నావికాదళ అత్యున్నత అధికారిని అకస్మాత్తుగా పదవినుంచి తప్పించడం వెనకగల కారణాలు తెలియాల్సి ఉంది. ఇరాన్-అమెరికా కాల్పుల విరమణ కొనసాగుతున్న నేపథ్యంలో జాన్ ఫెలాన్‌ను పదవి నుంచి తొలగించడం గమనార్హం. యూఎస్ రక్షణ మత్రి పీట్ హెగ్సెత్ ఇటీవల ఉన్నత సైనికాధికారి జనరల్ రాండీ జార్జ్‌ను తొలగించారు. ఆ తర్వాత కొన్ని వారాలకే ఫెలాను పదవి నుంచి తప్పించారు. వాషింగ్టన్‌లో నావికాదళ వార్షిక సమావేశానికి పెద్ద సంఖ్యలో నావికులు, నిపుణులు హాజరయ్యా రు. ఈ సమావేశంలో మాట్లాడిన తర్వాతే ఈ పరిణామం చోటుచేసుకొంది. ఫెలాన్‌ను తొలగించ డానికి గల కారణాలను వైట్ హౌస్ ప్రకటించ లేదు. ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించి, నావికా దళానికి ప్రాతినిధ్యం వహించడంలో ఫెలాన్ కీలక పాత్ర పోషించారు. యూఎస్ నావికాదళానికి అత్యంత కీలక సమయంలో ఫెలాన్‌ను పదవి నుంచి తొలగించారు. మరోవైపు నావికాదళానికి చెందిన మూడు విమాన వాహక నౌకలు పశ్చిమాసియాలో మోహరించి ఉన్నాయి. ఒకవేళ కాల్పుల విరమణ గడువు ముగిస్తే మళ్లీ ఇరాన్పై (Iran) పోరాటాన్ని కొనసాగిస్తామని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది.





## చైనీయులకు పర్యాటక వీసాల పునరుద్ధరణ

భారత్- చైనా మధ్య దౌత్య సంబంధాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే గత అయిదేళ్లుగా చైనా జాతీయులకు నిలిచిపోయిన పర్యాటక వీసాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయించింది. ఈమేరకు హోంశాఖ తాజాగా మార్గదర్శకాలను జారీ చేసింది. గల్వాన్ ఘటన తర్వాత చైనా టూరిస్ట్ వీసాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. టూరిస్టు వీసాల జారీలో పొరుగుదేశంతో ఉన్న సంబంధాలు సాధారణస్థితికి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. అధికారుల సమాచారం ప్రకారం.. చైనా, హాంకాంగ్ పౌరులకు పర్యాటక వీసాలను జారీ చేయడం కోసం కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. దౌత్య సంబంధాలను మెరుగుపరుచుకొనేందుకు గతేడాదినుంచి ఆంక్షల సడలింపు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఇరుదేశాల ఒప్పందంతో నేరుగా విమానాల రాకపోకలను పునరుద్ధరించారు. సుదీర్ఘకాలంగా నిలిచిపోయిన కైలాస మానససరోవర్ యాత్రను కూడా తిరిగి ప్రారంభించారు.

## హిందూ మహా సముద్రంలో ఇరాన్ చమురు నౌక సీజ్



ఇరాన్-అమెరికా మధ్య కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ వరుసగా నౌకలను సీజ్ చేస్తున్న ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల హర్మూజ్ జలసంధిలో ఇరాన్‌కు చెందిన ఓ నౌకను అగ్రరాజ్యం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా హిందూ మహాసముద్రంలోనూ మరో నౌకను అమెరికా సైన్యం సీజ్ చేసింది. ఈ విషయాన్ని అగ్రరాజ్య రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 'మేజిస్టిక్ ఎక్స్' పేరుతో ఉన్న నౌకను తమ దళాలు స్వాధీనం చేసుకున్నట్టు అమెరికా ప్రకటించింది. ఆ నౌకలో ఇరాన్ చమురును అక్రమంగా తరలిస్తున్నట్టు పేర్కొంది. "ఇరాన్‌కు సైనిక సాయం అందించే నౌకలను, సముద్ర మార్గంలో అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను మేం అడ్డుకుంటూనే ఉంటాం" అని అమెరికా తమ పోస్టులో రాసుకొచ్చింది. నౌక సీజ్‌కు సంబంధించిన వీడియోను 'ఎక్స్' ఖాతాలో విడుదల చేసింది. హెలికాప్టర్లనుంచి ఈ నౌకపైకి అమెరికా దళాలు దిగుతున్న దృశ్యాలు అందులో ఉన్నాయి. షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. ఈ 'మేజిస్టిక్ ఎక్స్' నౌక శ్రీలంక, ఇండోనేసియా మధ్య హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఇటీవల హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ పతాకంతో ప్రయాణిస్తున్న 'తౌస్కా' అనే వాణిజ్య నౌకను అమెరికా సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ నౌకలో క్షిపణి తయారీలో ఉపయోగించే రసాయనాలు ఉన్నట్టు వార్తలు వచ్చాయి. తమ వాణిజ్య నౌకను సీజ్ చేయడంపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నౌకను, అందులోని సిబ్బందిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

స్పోర్ట్స్

చైతన్యరథం

# సెంచరీతో చెలరేగిన సంజూ

- 54 బంతుల్లోనే 101 పరుగులు
- లక్ష్య ఛేదనలో తడబడుతున్న ముంబై
- కడపటి వార్తలందే సమయానికి 85/4

ఐపీఎల్ 2026లో భాగంగా గురువారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్(101) మరోసారి సెంచరీతో చెలరేగాడు. దీంతో సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. సీఎస్కే బ్యాటర్లలో రుతురాజ్ గైక్వాడ్ 22, డెవాల్డ్ బ్రెవిస్ 21, కార్తీక్ శర్మ 18 , జామీ ఓవర్టన్ 15 పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో ఏఎం గజన్‌ఫర్, అశ్వనీ కుమార్ చెరో రెండు వికెట్లు సాధించారు. మిచెల్ శాంట్నర్, జస్ప్రీత్ బుమ్రా చెరో వికెట్ తీశారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్ మొదట బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(14 బంతుల్లో 22 పరుగులు), సంజు శాంసన్ మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు ధాటిగా ఆడుతున్న క్రమంలో జట్టు 32 పరుగుల వద్ద గైక్వాడ్ తొలి వికెట్‌గా వెనుతిరిగాడు. అనంతరం వన్‌డౌన్‌లో వచ్చిన సర్ఫరాజ్ ఖాన్(14) తక్కువ స్కోర్‌కే పెవిలియన్ చేరాడు. అయితే.. సర్ఫరాజ్ ఖాన్ సాయంతో సంజు ముంబై బౌలర్లపై



విరుచుకపడ్డాడు. ఆ తర్వాత కూడా మిగిలిన సీఎస్కే బ్యాటర్ల సపోర్టుతో సంజు ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 54 బంతుల్లో 101 పరుగులు చేసి.. అజేయంగా నిలిచాడు. ఇక సంజు మెరుపు ఇన్నింగ్స్ ధాటికి ముంబై ముందు 208 పరుగుల భారీ టార్గెట్‌ను సీఎస్కే ఉంచింది. ఈ సీజన్‌లో సంజుకు ఇది రెండో సెంచరీ. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 52 బంతుల్లో 115 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

**ముంబై టాపార్డర్ విఫలం**

208 పరుగుల లక్ష్య ఛేదనతో బరిలో దిగిన ముంబై జట్టు ఓపెనర్లు క్వింటన్ డీకాక్ 7, దానిష్ మలేవర్ 0 విఫలమయ్యారు. నమన్ ధీర్ డకౌట్ అయ్యాడు. ఈ దశలో సూర్యకుమార్ యాదవ్ 35, తిలక్‌వర్మ 37 నాలుగో వికెట్‌కు 73 పరుగులు జోడించారు. తిలక్ వర్మ 37 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. కడపటి వార్తలందేసరికి 12 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేసింది.




## హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర

### అత్యధిక పరుగుల జాబితాలో చోటు

దక్షిణాఫ్రికా గడ్డపై భారత మహిళల జట్టు వరుస ఓటములను చవిచూస్తోంది. బుధవారం జోహన్నెస్‌బర్గ్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మూడో టీ20లోనూ 9 వికెట్ల తేడాతో భారత్ ఓడింది. దీంతో ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో టీమిండియా కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఓటమి పాలైనప్పటికీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఓ ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకుంది. మహిళల టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు




చేసిన కెప్టెన్‌గా హర్మన్ చరిత్ర సృష్టించింది. గతంలో ఈ రికార్డు శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు (3,016) పేరిట ఉండేది. సౌతాఫ్రికాతో జరిగిన మూడో టీ20తో ఆటపట్టును హర్మన్ అధిగమించింది. ఇప్పటివరకు భారత కెప్టెన్‌గా 3,017 పరుగులు చేసింది. ఈ జోహాన్స్‌బర్గ్ టీ20 హర్మన్ తన విశ్వరూపం ప్రదర్శించింది. హర్మన్ 38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 66 పరుగులు చేసి టీమిండియా తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచింది. 2,619 పరుగుల తో ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ మెక్ లానింగ్ ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉంది. మూడో టీ20లో ఓపెనర్ షఫాలీ వర్మ (64) అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, స్మృతి మంధాన 37 పరుగులు జోడించడం తో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 192 పరుగులు చేసింది. ఛేజింగ్ సమయంలో ప్రోటీస్ కెప్టెన్ లారా వోల్వార్డ్ (115) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో దక్షిణా ఫ్రికా 9 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది.

**ఉమెన్ టీ20 క్రికెట్‌లో**

**అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్లు వీరే**

--------------------------

ఇప్పటివరకు హర్మన్‌ప్రీత్ కౌర్-3,017, చమరి అటపట్టు-3,016, మెగ్ లానింగ్- 2,619, షార్లెట్ ఎడ్వర్డ్స్-2,529, సూజీ బేట్స్-2,236 అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో ఉన్నారు.

# కీలక టోర్నీ నుంచి పాక్ ఔట్

### - ఫుట్‌బాల్ మహిళల చాంప్ బహిష్కరణ

పాకిస్థాన్ ఫుట్‌బాల్ సమాఖ్య సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్ వేదికగా జరగనున్న సౌత్ ఏషియన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ మహిళల ఛాంపియన్‌షిప్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో పీఎఫ్‌ఎఫ్ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా రాజకీయ ఉద్రిక్తతల కారణంగా భారత్ వేదికగా జరిగే టోర్నీలకు పాక్ దూరంగా ఉండడం ఇదేమి తొలిసారి కాదు. గతేడాది తమిళనాడులో జరిగిన పురుషుల జూనియర్ హాకీ ప్రపంచ కప్ నుంచి కూడా పాక్ వైదొలిగింది. అంతకుముందు రాజ్‌గిర్‌లో ఆసియా కప్-2025కు కూడా తమ సీనియర్ పురుషుల జట్టును పాక్ పంపలేదు. పాకిస్థాన్ వైదొల



గడంతో ఈ టోర్నమెంట్‌ను ఆరు జట్లతో మాత్రమే నిర్వహించనున్నారు. ఈ ఫుట్‌బాల్ టోర్నీ మే 25 నుంచి జూన్ 6 వరకు గోవాలోని మార్గావ్ వేదికగా జరగనుంది. మొత్తం ఆరు జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూపు-ఏలో నేపాల్, శ్రీలంక, భూటాన్, గ్రూపు -బిలో భారత్, బంగ్లాదేశ్, మాల్దీవులు ఉన్నాయి. భారత్‌లో జరిగిన టీ20 క్రికెట్‌ను బహిష్కరించిన బంగ్లాదేశ్.. ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొననుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బంగ్లాదేశ్ బరిలోకి దిగనుంది. అయితే సౌత్ ఏషియన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ టోర్నీలో భారత్‌కు తిరిగిలేని రికార్డు ఉంది. ఇప్పటివంకు టీమిండియా ఐదు సార్లు (2010, 2012, 2014, 2016, 2019) విజేతగా నిలిచింది. భారత్ కూడా ఇటీవల పాక్ వేదికగా జరిగే క్రీడా ఈవెంట్లను బాయ్‌కాట్ చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే.



## రెండోరోజూ పతకాల జోరు

### - జూనియర్ షూటింగ్ వరల్డ్‌కప్

కైరో (ఈజిప్టు): ఐఎస్‌ఎస్‌ఎఫ్ జూనియర్ వరల్డ్‌కప్‌లో భారత షూటర్ల పతక జోరు రెండోరోజూ కొనసాగింది. బుధవారం జరిగిన పోటీల్లో మన షూటర్లు ఏకంగా మూడు రజతాలు, ఓ కాంస్యం సాధించారు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో రోహిత్ కన్యన్ రెండోస్థానంలో నిలిచి రజతం దక్కించుకున్నాడు. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో సెజాల్ కాంబ్లే రెండో స్థానంతో రజతం అందుకుంది. ఇక, పురుషుల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో రాజ్‌చంద్ర రజతం, అభినవ్ దేశ్వాల్ కాంస్యం కైవసం చేసుకున్నారు.

# 45 ఏళ్ల వయసులోనూ...

### - ఫ్రెంచ్ ఓపెన్‌కు సిద్ధమంటున్న వీనస్ విలియమ్స్



మాడ్రిడ్: వెటరన్ టెన్నిస్ తార వీనస్ విలియమ్స్ వరుస ఓటములు ఎదురవుతున్నా పట్టు వదలడం లేదు. మంగళవారం రాత్రి జరిగిన మాడ్రిడ్ ఓపెన్ సింగిల్స్ తొలి పోరులో ఓటమిపాలైన 45 ఏళ్ల వీనస్.. ఇప్పుడు ఫ్రెంచ్ ఓపెన్‌పై గురి పెట్టింది. వచ్చేనెల 24 నుంచి జరిగే ఈ క్లే కోర్టు గ్రాండ్‌స్లామ్‌లో ఆడాలనుకుంటున్నట్టు తెలిపింది. మాడ్రిడ్ మ్యాచ్‌తో వీనస్ సింగిల్స్‌లో వరుసగా పదో పరాజయాన్ని చవిచూసింది. 16 నెలల విరామానంతరం గతేడాది మధ్యలో రాకెట్ పట్టిన వీనస్.. అప్పటినుంచి ఆడిన ప్రతి టోర్నీలోనూ ఆరంభ మ్యాచ్‌లోనే వెనుదిరిగింది. అయినా ఈ ఓటములతో తాను అధైర్య పడడం లేదనీ, వైల్డ్‌కార్డ్ ఎంట్రీ లభిస్తే కచ్చితంగా రోలాండ్ గారోస్‌లో పోటీపడతానని వీనస్ పేర్కొంది. కెరీర్‌లో ఏడు సింగిల్స్ గ్రాండ్ స్లామ్స్ సాధించిన వీనస్.. ఫ్రెంచ్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ ట్రోఫీలను మాత్రం అందుకోలేకపోయింది. ఇక చివరిగా 2021లో రోలాండ్ గారోస్‌లో ఆడిన ఆమె అప్పుడు తొలి రౌండ్లోనే వెనుదిరిగింది. ఈ తార టెన్నిస్‌లో సంచలనాలు సృష్టించింది. ఎన్నో రికార్డులు సొంతం చేసుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకుంది. ఇప్పటికీ వీనస్ విలియమ్స్ అంటే క్రీడాకారుల్లో ఏ మాత్రం క్రేజ్ తగ్గలేదంటే ఆమెకు ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థమవుతుంది. ఆమె ఇలానే ఆడాలని కోరుకుంటున్నారు. ఆమె మ్యాచ్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరి ఈ నల్ల జాతి అందాల తార ఫ్రెంచ్ ఓపెన్‌లో తలపడుతుందో లేదో వేచి చూడాలి. ఓటములు ఎదురైనా గెలుపు కసితో ముందుకు సాగడం వీనస్ విలియమ్స్ నుంచి క్రీడాకారులు నేర్చుకోవాల్సిన పాఠం.

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 24 ఏప్రిల్ 2026 X

# కుబేరుడితో రావణ యుద్ధం



రణబీర్‌కపూర్, సాయిపల్లవిలను సీతారాములుగా చూపిస్తూ బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న అత్యంత భారీ బడ్జెట్ ప్రాజెక్టు 'రామాయణం'. సాధారణంగా రామాయణ కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారంచుడుతున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీస్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా సుమారు4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేకస్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు,ముఖ్యంగా లంకా నగరం,రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని వీఎఫ్ఎక్స్ హాలీవుడ్ స్థాయిని మించిఉందని ప్రశంసల జల్లుకురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈవిజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'గవర్నర్'గా మనోజ్ బాజ్‌పాయ్




జాతీయ అవార్డు గ్రహీత, బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గవర్నర్: ద సైలెంట్ సేవియర్. ఈ సినిమాకు చిన్మయ్ దీపక్ మాండ్లేకర్ దర్శకుడు. ప్రముఖ నిర్మాత విపుల్ అమృత్ లాల్ షా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. నేడు మనోజ్ బాజ్‌పేయి పుట్టినరోజు సందర్భంగా చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. నేడు భారతదేశం ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా వెలుగొందుతోంది అంటే, దాని వెనుక ఒక అజ్ఞాత వీరుడు ప్రాణాలకు తెగించి చేసిన అలుపెరుగని పోరాటం. చరిత్ర పుటల్లో మరుగున పడిపోయిన ఆ అద్భుత యోధుడి గాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ తెరకెక్కిన చిత్రమే గవర్నర్: ద సైలెంట్ సేవియర్ అంటూ చిత్రబృందం ఈ పోస్టర్‌ను పంచుకుంది. మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, అదా శర్మ, మధు, నోషాద్ మహమ్మద్ కుంజు, పరితోష్ సాండ్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అమిత్ త్రివేది స్వరాలు సమకూరుస్తుండగా, దిగ్గజ కవి జావేద్ అక్తర్ సాహిత్యాన్ని అందిస్తున్నారు. సన్‌షైన్ పిక్చర్స్ పతాకంపై విపుల్ అమృత్ లాల్ షా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సమ్మర్ కానుకగా జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# మేలో మొదలెట్టేస్తారట



అట్లీ తెరకెక్కిస్తున్న 'రాకా' తదుపరి ప్రాజెక్ట్‌గా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌తో బన్నీ ప్రాజెక్టు ఉంటుందన్న వార్తలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. 'ఏఏ23' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్‌పై తాజాగా రచయిత రత్నకుమార్ కీలక విషయాలు వెల్లడించడం ఆసక్తిని పెంచింది. ప్రీ-ప్రొడక్షన్ పనుల్లోవున్న ప్రాజెక్టు, మే రెండోవారంనుంచీ షూటింగ్ ప్రారంభించే అవకాశముందని ఉందని సమాచారం. రత్నకుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా కథ గ్లోబల్ ఆడియన్స్‌ను మెప్పించే స్థాయిలో ఉంటుందని తెలిపారు. ఈ మూవీ స్టోరీ అంతర్జాతీయ ప్రేక్షకులకు కూడా నచ్చుతుంది. కేవలం నటీనటులు లేదా సెట్స్‌వల్ల కాదు... కథలోనే ఆ స్థాయి ఉంది" అని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు మూడు వారాలపాటు లోతైన చర్చలు జరిగాయని, అల్లు అర్జున్‌తో జరిగిన మీటింగ్స్ తమ టీంకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని రత్నకుమార్ వెల్లడించారు. మే రెండోవారంనుంచి పనులు మరింత వేగం అందుకుంటాయని చెప్పారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోతోనే ఈ సినిమా ఇప్పటికే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ప్రాజెక్టులో బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధాకపూర్‌ను హీరోయిన్‌గా తీసుకుంటారనే ప్రచారం బలంగా వినిపిస్తోంది. మూవీ థీమ్ కంటెంట్ సోషల్ మీడియాలో ఇప్పటికే ట్రెండ్ అవుతోంది. ఒక్క థీమ్ సాంగ్‌తోనే ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల సంఖ్యలో రీల్స్ క్రియేట్ కావడం విశేషం. అల్లు అర్జున్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో గ్లోబల్ స్థాయిలో ఆకట్టుకునే కథతో వస్తున్న ప్రాజెక్ట్ -టాలీవుడ్‌కు మరో మైలురాయిగా నిలుస్తుందా? చూడాలి.

# ఒక్క హిట్టుపడాలి!



కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన శ్రీలీల.. ప్రస్తుతం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. రవితేజతో చేసిన 'ధమాకా' బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఓవర్‌నైట్ మారిపోయింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప-2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేదు. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా... సినిమాలో ఆమె పాత్రకు గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా విజయాలు అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల బాలీవుడ్‌పైనే ఆధారపడినట్టు కనిపిస్తోంది. ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ ఏడాది శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

# అవన్నీ చెప్తే.. కాపురాలు కూలిపోతాయ్



తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న గాయని గీతా మాధురి. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె... తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల గాయకుడు నోయెల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ... "నేను ఎప్పుడో ఒకసారి కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదోక ప్రేమ జంట వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలామంది నాకు కనిపించారు" అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది. నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే.

# ఉస్తాద్.. గ్లోబల్ డామినేషన్

పవన్ కళ్యాణ్ హీరోగా రీరెంట్‌గా వచ్చిన సినిమానే ఉస్తాద్ భగత్‌సింగ్. ఈ వేసవిలో గబ్బర్‌సింగ్ తరహా మ్యాజిక్ చేస్తుందని అంతా అనుకున్నారు కానీ సినిమా ఊహించని ఫలితాన్ని అందుకోవాల్సి వచ్చింది. ఇక ఈ సినిమా థియేటర్స్ తర్వాత ఓటిటిలో ఎంట్రీ ఇచ్చింది. దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ రిలీజ్‌కి తీసుకొచ్చిన ఈ సినిమా ఓటిటిలో మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంది. లేటెస్ట్‌గా నెట్ ఫ్లిక్స్ గ్లోబల్ లెవెల్లో సినిమా ట్రెండ్ అవుతున్నట్టు రివీల్ చేశారు. సో ఓటిటిలో మాత్రం ఉస్తాద్ భగత్ సింగ్‌కి సాలిడ్ రెస్పాన్స్ దక్కినట్టే అని చెప్పాలి. ఇక ఈ సినిమాలో పవన్ సరసన శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా నటించారు. దేవిశ్రీ ప్రసాద్, థమన్‌లు సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

